# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త



ఆదివారం 3, మే 2026 | 16 పేజీలు

## గిరిజన ప్రాంతంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా

# కృషి



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం విద్యార్థులకు వరం

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

దుమ్ముగూడెం ప్రభాతవార్త : రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. తొలుత దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు గ్రామంలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

2 లో



2లో

## సంక్షేమం,అభివృద్ధి,ప్రభుత్వ ధ్యేయం : కలెక్టర్ దివాకర టిఎస్

### చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో పేలిన ఐఈడి

## ఇన్స్పెక్టర్ ముగ్గురు జవాన్లు మృతి

### ప్రమాదశాత్తు జరిగిన సంఘటన ఐజి సుందర్ రాజ్ పట్టులింగం



చర్ల, ప్రభాతవార్త : చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ మార్చి 31తో ముగిసిన విషయం తెలిసిందే. కగార్ సమయంలో మావోయిస్టులు భారీ ఎత్తున లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన సమాచారం మేరకు గత కొంతకాలంగా చత్తీస్‌గఢ్ లోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన కాంకేర్ దంతెవాడ సుకుమా నారాయణ పూర్ బీజాపూర్ అటవి ప్రాంతంలో ఐఈడిల వెలికితీత చేపట్టాయి భద్రతా బలగాలు ఈ క్రమంలో శనివారం కాంకేర్ నారాయణపూర్ జిల్లా సరిహద్దు చోటేబేధియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో డిమైనింగ్ ఏరియా డామినేషన్ లో భాగంగా డిఆర్జీ జవాన్లు ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులు అమర్చిన మందుపాతరను గుర్తించి వెలితీసే క్రమంలో ప్రమాదవశాత్తు పేలి ఒక ఇన్స్పెక్టర్ ముగ్గురు జవాన్లు మృతిచెందారు.

2లో

### అనుకున్నట్లే

# అయ్యింది

- వాణిజ్య సిలిండర్ పై వడ్డన
- దేశ చరిత్రలో అతిపెద్ద పెంపు ఇదే
- మూడు నెలల్లో మూడోసారి పెంపు
- ధరలు పెంచనున్న హోటల్స్ యాజమాన్యాలు
- పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు
- ఆందోళనకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు

2 లో

ఖమ్మం, ప్రభాతవార్త : ప్రజలు, రాజకీయ పక్షాల నాయకులు, ప్రతి ఒక్కరూ అనుకున్నట్లుగానే, ఊహించినట్లుగా జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్ అనంతరం గ్యాస్ ధరలు పెరుగుతాయని ఊహిస్తూ వచ్చిన విషయాలు కేంద్ర ప్రభుత్వం నిరూపించింది. మూడు మాసాలుగా గ్యాస్ ధరలు పెంచుతూ వస్తుంది. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర విపరీతంగా పెంచింది. దేశ చరిత్రలో పెద్ద మొత్తంలో వాణిజ్య సిలిండర్ ధర పెరగటం ఇదే మొదటిసారి అని రాజకీయ పక్షాల నాయకులు, ప్రజలు అంటున్నారు.



## గిరిజన ప్రాంతంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం విద్యార్థులకు వరం**

**పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు తొలుత దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు గ్రామంలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధిస్తుందని ఆయన అన్నారు యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి పోషకాహారం క్రీడలు నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు ఆధునిక తరగతి గదులు సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు గ్రంథాలయం క్రీడా మైదానాలు హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని తెలిపారు ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు మండలంలోని చింతగుప్ప గ్రామం నుండి బురదమడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు సుజ్ఞానపురం గ్రామం వద్ద ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేశారుములకపాడు గ్రామంలోని ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో నిర్మించిన మినీ స్టేడియంలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో కూడిన మినీ ఇండోర్ స్టేడియం ను మంత్రి ప్రారంభోత్సవం చేశారు గ్రామీణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మినీ ఇండోర్ స్టేడియంలో కల్పించిన సదుపాయాలను జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టులో మంత్రి, కలెక్టర్ ఎస్పీ స్థానిక శాసనసభ్యుడు వెంకటరావుతో కలిసి షటిల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు దబ్బనూతల క్రికెట్ లీగ్ పోటీలను ఆయన ప్రారంభించారు మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని మొదటి విడత విజయవంతంగా పూర్తయిందని



రెండో విడతను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు రైతుల సంక్షేమంపై మాట్లాడుతూ ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారుప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దిశగా రహదారులు విద్య, ఆరోగ్యం, క్రీడా రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా అందిస్తూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు యంగ్ ఇండియా పాఠశాల రహదారి, క్రీడా వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, రవాణా, క్రీడా రంగాల్లో పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థానిక తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ భూసేకరణలో ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేశారని తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ను కొనియాడారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ద్వారా జిల్లాలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు ఈ పాఠశాలలో సుమారు 2,000 నుండి 2,500 మంది విద్యార్థులు ఒకేచోట విద్యనభ్యసించే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా కొనసాగుతోందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు ఐటీడీఏ పీవో రాహుల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ పోలీస్ అధికారులు పలువురు జిల్లా డివిజన్ స్థాయి అధికారులు మండల అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో పేలిన ఐఈడిఇన్స్పెక్టర్ ముగ్గురు జవాన్లు మృతి

**ప్రమాదశాత్తు జరిగిన సంఘటనఐజి సుందర్ రాజ్ పట్టులింగం**

**చర్ల,మే 2 (ప్రభాతవార్త) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ మార్చి 31తో ముగిసిన విషయం తెలిసిందే.కగార్ సమయంలో మావోయిస్టులు భారీ ఎత్తున లొంగిపోయారు.లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన సమాచారం మేరకు గత కొంతకాలంగా ఛత్తీస్‌గఢ్ లోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన కాంకేర్ దంతెవాడ సుకుమా నారాయణ పూర్ బీజాపూర్ అటవి ప్రాంతంలో ఐఈడిల వెలికితీత చేపట్టాయి భద్రతా బలగాలు ఈ క్రమంలో శనివారం కాంకేర్ నారాయణపూర్ జిల్లా సరిహద్దు చోటేబేథియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో డిమైనింగ్ ఏరియా డామినేషన్ లో భాగంగా డిఆర్జీ జవాన్లు ఆపరేషన్ చేపట్టారు.మావోయిస్టులు అమర్చిన మందుపాతరను గుర్తించి వెలితీసే క్రమంలో ప్రమాదవశాత్తు పేలి ఒక ఇన్స్పెక్టర్ ముగ్గురు జవాన్లు మృతిచెందారు.మృతిచెందిన వారిలో సుఖరామ్ వట్టి ( ఇన్‌స్పెక్టర్) కానిస్టేబుల్ కృష్ణ కోమ్రా సంజయ్ గఢ్ పాల్ ఘటనా ప్రాంతంలో మృతిచెందగా మరో జవాన్ పరమానంద్ కొర్రామ్ తీవ్రగాయాలు అవ్వడంతో హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం రాయపూర్ తరలించి చికిత్సలు అందిస్తుండగా మృతిచెందాడు.ఈ ఘటనపై ఐజీ సుందర్ రాజ్ మాట్లాడుతూ ఈ చాలా దురదృష్టమైన సంఘటన అని మృతుల కుటుంబాలకు తన సానుభూతిని వ్యక్తం చేసారు.వారికి పోలీస్ శాఖ ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.













# అనుకున్నట్లే అయ్యింది

**వాణిజ్య సిలిండర్ పై వడ్డన**

**దేశ చరిత్రలో అతిపెద్ద పెంపు ఇదే**

**మూడు నెలల్లో మూడోసారి పెంపు**

**ధరలు పెంచనున్న హోటల్స్ యాజమాన్యాలు**

**పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు**

**ఆందోళనకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** ప్రజలు, రాజకీయ పక్షాల నాయకులు, ప్రతి ఒక్కరూ అనుకున్నట్లుగానే, ఊహించినట్లుగా జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్ అనంతరం గ్యాస్ ధరలు పెరుగుతాయని ఊహిస్తూ వచ్చిన విషయాలు కేంద్ర ప్రభుత్వం నిరూపించింది. మూడు మాసాలుగా గ్యాస్ ధరలు పెంచుతూ వస్తుంది. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర విపరీతంగా పెంచింది. దేశ చరిత్రలో పెద్ద మొత్తంలో వాణిజ్య సిలిండర్ ధర పెరగటం ఇదే మొదటిసారి అని రాజకీయ పక్షాల నాయకులు, ప్రజలు అంటున్నారు. ఒకేసారి 993 రూపాయలు పెంచడంతో వాణిజ సిలిండర్ ధర రూ. 3,314 చేరింది. హోటల్స్ లో అల్పాహారం తినేవారిపై భారం పడనుంది. సిలిండర్ ధర పెంచడంతో హోటల్స్ యాజమాన్యాలు కూడా అల్పాహారం ధరలు పెంచేందుకు సిద్ధమయ్యారు. ధరలు భారీగానే పెంచేందుకు యాజమా న్యాలు నిర్ణయించారు. ఈ ఏడాది జనవరి నుంచి చూసుకుంటే ఆరుసార్లు గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచింది. ధరల పెంపు 84 శాతానికి చేరుకుంది. హోటల్స్, రెస్టారెంట్లు, టి దుకాణాల నిర్వహణ భారమైనప్పటికీ ఉపాధి కోసం నడపక తప్పదు. చివరికి ధరలు పెంచి హోటల్స్ యాజమాన్యాలు ప్రజలపై భారం మోపనున్నారు. పెంచిన గ్యాస్ ధరలను భరించలేక గ్రామాల్లో చిన్న చిన్న హోటల్స్ మూసివేసేందుకు రంగం సిద్ధమైంది. ప్రతి మండల కేంద్రంలో చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేశారు. అంతగా వ్యాపారము ఉండదు. దీంతో మూసి వేయక తప్పడం లేదు. పట్టణ, నియోజకవర్గ కేంద్రాల్లో హోటల్స్ మంచిగానే నడుస్తాయి. సదర్ పట్టణాల్లో హోటళ్ల యాజమాన్యాలు హోటల్స్ నిర్వహించాలంటే ధరలు పెంచక తప్పడం లేదు. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర ఇంతకుముందు 2,321 రూపాయలు ఉండగా ప్రస్తుతం 3,314 రూపాయలకు చేరింది. ఒక్కసారి 993 రూపాయలు పెంచిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కింది. ఐదు కిలోల సిలిండర్ ధర ఇంతకుముందు 673 రూపాయలు ఉండగా ప్రస్తుతం 914 రూపాయలకు పెరిగింది. ఒక్కసారిగా 214 రూపాయలు పెంచారు. ఈ ఏడాది జనవరిలో 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధర 1,801 రూపాయలు ఉండగా మే నెల వచ్చేనాటికి రూ.3,314 కు చేరింది. ప్రస్తుతం గ్యాస్ ధర భారీగా పెరగడంతో మరికొన్ని హోటల్స్ మూత వేసేందుకు సిద్ధమవుతున్నారు. బ్లాక్ లో 19 కేజీల వాణిజ్య సిలిండర్ ఐదు నుంచి 6 వేల రూపాయలు చెల్లించి కొనుగోలు చేయాలంటే హోటల్స్ నిర్వాహకులకు ఇబ్బందిగానే ఉంటుంది. దీంతో హోటల్స్ నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. హోటల్స్ లో టిఫిన్ తినే , కాఫీ తాగే పరిస్థితి లేకుండా పోయింది. కార్మికులు ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. హోటల్స్ లో పనిచేస్తూ కుటుంబ పోషణ నిమిత్తం సంపాదించుకుంటున్న కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. దృష్టి సారించారు. అంతేకాకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ హాస్టల్ లప్లై కూడా గ్యాస్ పెంపు భారం పడింది. ధరలు పెంచమని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రి స్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని రాజకీయ పక్షాల నాయకులు తీవ్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. వాణిజ సిలిండర్ ధర పెంపు మేడే కానుకగా మోడీ ప్రకటించారని వామ పక్షాల నాయకులుఎద్దేవా చేస్తున్నారు. ప్రజల ప్రయోజనాలను కాపా డడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ చమురు రంగ సంస్థలు ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరిచాయి. ఇది ఇలా ఉండగా గ్యాస్ ధరల పెంపు సామాన్యులపై భారం పడిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. హోటల్స్, రెస్టారెంట్స్, కేఫ్ ల యజమానులు తీవ్రంగా నష్టపోనున్నందున పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలపై ప్రభావం చూపుతుం దన్నారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే ధరల పెంపు నిర్ణయం సరైంది కాదన్నారు. భారత రాష్ట్ర సమితి, వామపక్షాలైన సిపిఎం, సిపిఐ, ట్రేడ్ యూనియన్స్ సిఐటియు తదితర సంఘాల ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు ఆందోళనలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. దేశ చరిత్రలో ఇంత భారీగా ధరలు పెంచడం ఎవరికి మింగుడు పడడం లేదు. పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయని ప్రచారం జరుగుతుంది. లీటరుకు నాలుగు నుంచి ఐదు రూపాయలు పెంచు తారని ప్రచారం జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలకు జీవనం భారంగా పరిణమించిన తరుణంలో గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతారని ప్రచారం జరుగుతుండడంతో ప్రజలకు పాలు పోను పరిస్థితి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ధరలు తగ్గించేంతవరకు ఐక్య పోరాటాలు నిర్వహించక తప్పదు అంటున్నారు.

## రైతుల భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యం

**ఏనుమాముల మార్కెట్ లో సీసీ కెమెరాలు ప్రారంభం**

**పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ సిటీ మే2 ప్రభాతవార్త** ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో 120 సీసీ కెమెరాల ను రాష్ట్ర అటవీ, పర్యా వరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మార్కెట్లో జరిగే లావాదేవీలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఉండేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.రైతుల భద్రత, పారదర్శకత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతును రాజుగా నిలబెట్టడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో రైతన్నల ఆందోళన
# తహశీల్దార్ హామీతో దీక్ష విరమణ

**తల్లాడ, మే 02, ప్రభాతవార్త**

ధాన్యం, మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం మండుటెండను సైతం లెక్కజేయకుండా తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులు ఆందోళన చేపట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరచి మూడు వారాలైన ధాన్యం కొనుగోలు చేసే నాధుడే లేకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ఇప్పటికే రైతులు





80 శాతం పండిన పంటను దళారులకు విక్రయించారని మిగిలిన 20 శాతం ధాన్యాన్ని కూడా కొనే పరిస్థితి లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతు ఆందోళన చెందే పరిస్థితి నెలకొందని, ఇటీవల రైతులు రోడ్లెక్కినా పట్టించుకునే పరిస్థితి లేదని రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి ఆరోపించారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఖాళీ సంచులు కూడా ఇచ్చే పరిస్థితి లేదంటే రైతు ఏ స్థితిలో ఉన్నాడో అర్ధమవుతోందని విమర్శించారు. ఆందోళన చేస్తుండటంతో తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి శిబిరం వద్దకు వెళ్ళి మీ న్యాయమైన సమస్యను పరిష్కరించడం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఆందోళన విరమింపజేయాలని కోరడంతో తహశీల్దార్ హామీపై ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై గిర్దావర్ కిరణ్, తల్లాడ గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, నాయకులు నల్లమోతు మోహన్‌రావు, ఐనాల రామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్ పాల్గొన్నారు.

# డిప్యూటి తహశీల్దార్ బదిలీ బాధాకరం

**తల్లాడ, మే 02, ప్రభాతవార్త**

తల్లాడ డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ రెహమాన్ బదిలి కావడంతో తహశీల్దార్ కార్యాలయంలో శనివారం సాయంత్రం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ టి. కరుణాకరరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఉద్యోగమంటే కత్తి మీద సాములాంటిదని, డిప్యూటి తహశీల్దార్‌గా రెండు నెలల వ్యవధిలోనే అటు ప్రజలు, ఇటు ఉద్యోగులగా మన్ననలు పొందడంతో రెహమాన్ చేసిన కృషి అభినందనీయం అని కొనియాడారు. సన్మాన గ్రహీత రెహమాన్ మాట్లాడుతూ రెండు నెలల వ్యవధిలోనే తాను డిటిగా పనిచేశానని తనకు తహశీల్దార్‌తో పాటు సిబ్బంది తమపై చూపిన అభిమానాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, జిపిఓలు వెంకట్, హనుమంతరావు, గురవయ్య, వెంకట కృష్ణ, విజయ్, రామాంజనేయులు, బి. రమేష్, నూర్జహాన్, ప్రమీల, మమత, స్వప్న, నల్లగొండ శ్రీను, జాని, చిట్టెమ్మ, ధరణి ఆపరేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు రైతు మృతి

**పొలం పనుల్లో ఉన్న గోపయ్యపై పిడుగు పడి విషాదం**

**కన్నీరుమున్నీరైన కుటుంబం**

**బూర్గంపహాడ్: పొలం పనికి వెళ్లినవాడు..**

**తిరిగి ఇంటికొస్తాడని ఎదురుచూసిన కుటుంబానికి మిగిలింది విషాదమే..”**

**బూర్గంపహాడ్ ,ప్రభాత వార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామానికి చెందిన రైతు సోడె గోపయ్య (55) పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. శుక్రవారం కురిసిన వర్షంలో గోపయ్య తన పొలంలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. ఈ ఘటనలో గోపయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అతడితో ఉన్నవారు ఏమి జరిగిందో అర్థం చేసుకునేలోపే ప్రాణాలు విడిచినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్క క్షణంలో మారిపోయిన కుటుంబ జీవితంగో



పయ్య మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీ రయ్యారు. ఇంటి పెద్దగా ఉన్న అతని ఆకస్మిక మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి తీరని లోటుమృతుడు గోపయ్యకు భార్య, ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు.“ఇంటికి ఆధారం అయిన వ్యక్తిని ఒక్క క్షణంలో కోల్పోయాం..” అంటూ కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. రైతుల భద్రతపై ప్రశ్నలువర్షాకాలంలో పొలం పనులు చేస్తున్న రైతులకు పిడుగుపాటు ప్రమాదం ఎప్పటికప్పుడు ముప్పుగా మారుతోంది. సరైన జాగ్రత్తలు, అవగాహన లేకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. పొలం కోసం ప్రాణం పెట్టిన రైతు.. అదే పొలంలో ప్రాణాలు కోల్పోవడం విషాదకరం.

# పిడుగుపాటుకు పూరిల్లు దగ్ధం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలో శనివారం సాయంత్రం అకస్మాత్తుగా ఉరుములతో కూడిన వర్షం పడింది దీంతో మండలంలోని ముసలమడుగు గ్రామానికి చెందిన పూజారి రమేష్ పూరిల్లు పై పిడుగు పడగా పూరిల్లు



పిడుగుపాటుకు పూర్తిగా దగ్ధమైంది దీంతో ఇంట్లో ఉన్న వారు బయటకి పరుగులు తీయగా ఇంట్లో ఉన్న సామాగ్రి బట్టలు ధాన్యం మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి అలాగే మండలంలోని ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో పలుచోట్ల భారీగా వృక్షాలు నేలకొరిగాయి పలు విద్యుత్ స్తంభాలపై చెట్లు పడగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి అంజిపాక గ్రామం వద్ద గాలి దుమారానికి విద్యుత్ స్తంభాలపై చెట్లు పడగా నాలుగు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి భారీ గాలితో కూడిన వర్షం వల్ల జనజీవనం అస్తవ్యస్తమైంది

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**బూర్గంపహాడ్ , ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శనివారం. మొరంపల్లి బంజర్ గ్రామ శివారు ప్రాంతంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంజనాపురం గ్రామానికి చెందిన ధారావత్ కిషన్ (50) అంజనాపురం గ్రామం నుండి రహదారిపై నడుచుకుంటూ మొరంపల్లి బంజర్ గ్రామానికి వస్తుండగా బంజర్ గ్రామ శివారు క్రషర్ మిల్లు ప్రాంతం లో వెనకనుంచి కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






# గానుగపాడు లో గాలి బీభత్సం.....

**.పిడుగుపాటుకు యువకుడు మృతి.....**

**నేల మట్టమైన వృక్షాలు..**

**.చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలంలో శనివారం గాలి బీభత్సం సృష్టించిన ఘటనలో గానుగుపాడు గ్రామంలో పిడుగు పడి కొండ్రు వినోద్ 28 సంవత్సరాలు అనే యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది వివరాల్లోనికి వెళితే ........చంద్రుగొండ మండలం గానుపాడు గ్రామానికి చెందిన పనితి కాంతారావు అనే యువ రైతు తన మొక్కజొన్న చేను వద్ద కాపలాగా ఉండగా తన స్నేహితులైన కొండ్రు వినోద్ తీట్ల అశోక్ తో పాటు రేపల్లెవాడ గ్రామపంచాయతీ శ్రీరామ్ పురం గ్రామానికి చెందిన జక్కుల రాజశేఖర్ నలుగురు కలిసి శనివారం కాంతారావు మొక్కజొన్న చేను వద్ద సరదాగా గడుపుతున్న క్రమంలో సుమారు నాలుగు గంటల సమయంలో ఈదురు గాలులతో కూడిన ఉరుములు మెరుపుల తో భారీ వర్షం రావడంతో అక్కడే ఉన్న ఓ చెట్టు కిందకు వెళ్లారు ఒకసారిగా మెరిసి పిడుగు ఆ చెట్టు దగ్గరలో పడడంతో నలుగురు స్పృహ తప్పి పడిపోయినారు అశోక్ స్పృహ రాగ 108కు సమాచారం అందించారు ఈలోగా కాంతారావు గృహ రావటం పక్క చేలో ట్రాక్టర్ తో దుక్కి దుమ్మిస్తున్న రాజు అనే వ్యక్తి చెట్టు వద్దకు



రావడంతో నలుగురు పడిపోవడానికి గమనించి వెంటనే గ్రామంలోని బంధువులకి సమాచారం అందించి పడిపోయిన వారిని లేపే క్రమంలో కొండ్రు వినోద్ స్పృహ లోనికి రాకపోవడంతో కిలోగా గ్రామస్తులు తో పాటు 108 రావడంతో వినోద్ తో పాటు తిట్ల అశోక్ రాజశేఖర్ని 108 ద్వారా కొత్తగూడెం తరలించారు కాంతారావు అనే రైతుని ఆటోలోనే చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించిన డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాఅప్పటికే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో వినోద్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు వినోద్ తల్లిదండ్రి ఓ సోదరుడు ఉన్నారు మిగిలిన ముగ్గురు ప్రాణాల కు ప్రమాదం ఏమి లేదని తెలిపారు వినోద్ మృతి చెందడంతో గానుగపాడు గ్రామంలో విషాద ఛాయలు ఆలుముకున్నాయి వినోద్ మృతితో తల్లిదండ్రులు చేతికి అందిన కొడుకు విగత జీవుగా పడి ఉండడాన్ని చూసి రోధించిన తీరును.... అక్కడున్న వారినందరిని కంటతడి పెట్టించింది గాలి బీభత్సానికి గ్రామంలోని పలు వృక్షాలు నేలమట్టం కాగా రోడ్లకు సైతం చెట్లు అడ్డంగా ఇరికిపడ్డాయి గ్రామంలో కొందరు రేకులు షెడ్లు లేచిపోగా ఇళ్లపై కప్పులు ఎగిరిపడ్డాయి అదే విధంగా గ్రామంలో పలువు రైతుల మట్టజన్న నిలువలు గురి ధాన్యం తడిసి ముద్దయి....







# విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు ఘాతం సోకకుండా విద్యుత్తు వాడకంలో అప్రమత్తంగా వ్యవహరించాలి.

**విద్యుత్తు ప్రమాదాల నుండి రక్షించుకుందాం.**

**విద్యుత్తు భద్రత సూచనలను పాటిద్దాం.**

**విద్యుత్తును పొదుపుగా వాడి..ఆర్థికంగా బలపడండి.**

**విద్యుత్తు ఆదా చేయుటకు వినియోగదారులకు కొన్ని ముఖ్యమైన సూచనలు.**

**విద్యుత్తు భద్రత వారోత్సవాల్లో భాగంగా..**

**ప్రమాదాల నివారణ పై రూపొందించిన వాల్ పోస్టరులు..**

**కరపత్రాలను ఆవిష్కరణ.మండల విద్యుత్తు శాఖ ఏఈ ముడితే ఉమాకాంత్.**

ఏన్కూరు,మే 02, ప్రభాతవార్త :

విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు ఘాతం సోకకుండా..విద్యుత్తు వాడకంలో అప్రమత్తంగా వ్యవహరించాలని మండల విద్యుత్తు శాఖ ఏ ఈ ముడితే ఉమాకాంత్ వినియోగదారులకు సూచించారు.మండల కేంద్రమైన ఏనుకూ రులోని విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్తు భద్రత వారోత్స వాల్లో భాగంగా.. విద్యుత్తు ప్రమాదాల నివార ణపై రూపొందించిన వాల్ పోస్టరులు..కరపత్రాలను సిబ్బందితో ఆయన ఆవిష్కరించారు.విద్యుత్తు విని యోగదా రులకు విద్యుత్తు భద్రత సూచనలు చేస్తూ..విద్యుత్తు ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు.ఈ సందర్భం గా ముడితే ఉమాకాంత్.. విద్యుత్తు ప్రమాదాల నివారణ సూచనలు..వినియోగదారులు. .మరియు విద్యుత్తు సి బ్బంది కూడా తప్పనిసరిగా అనుసరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఆయన కొన్ని ముఖ్య మైన సూ చనలు తెలిపారు.రాబోయే వర్షాకాల నేపథ్యంలో..ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్నందున..రైతులకు..విద్యు త్తు వినియోగదారులందరికి విద్యుత్తు ప్రమాదాల నివారణ సూచనలు చేశారు. మీ దగ్గరలో గాని..మీ ఇంట్లో గాని పొలాల వద్ద గాని..తడి చేతులతో విద్యుత్ పరికరాలను..మరియు తీగలను ముట్టుకోకండి..ముఖ్యంగా బట్టలు ఆరేసి దండేములకు విద్యుత్ వైర్లు తాకకుండా..చూసుకోవాలని..విద్యుత్తు ప్రవహిస్తున్న వైర్లకు..ఎలాంటి అతుకు లు లేకుండా చూసుకోవాలని..ఒకవేళ అలాంటి అతుకులు ఉన్న వైర్లను వెంటనే అనుభవం ఉన్న..ఎలక్ట్రీషియన్ చేత సరి చేయించుకోవాలి. .ఆరు బయట ఉన్న విద్యుత్తు స్తంభాలను తాకవద్దని..పశువులను విద్యుత్తు స్తంభాల కు కట్టకూడదు..రైతులు ట్రాన్స్ పార్మర్ల వద్దకు వెళ్లకండి..మీయొక్క స్టార్టర్ డబ్బాలను నీటిలో తడవకుండా పైకి ఏర్పాటు చేసుకోవాలి..స్టార్టర్ డబ్బాలు ఇనపవి కాకుండా ప్లాస్టిక్ పీవీసి డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలి..స్టార్ట ర్ వద్ద రబ్బర్ మ్యాట్ పరిచి..దానిపై నిలబడి ఆన్ ఆఫ్ చేయాలి..వోల్టేజ్ లో హెచ్చుతగ్గులు ఉన్న..ట్రాన్స్ పార్మర్ల వద్ద శబ్దం వస్తున్న..వెంటనే విద్యుత్ శాఖ వారికి తెలియజేయాలి..వర్షాలు వల్ల చెట్టు..లేక కొమ్మలు విద్యుత్తు వై ర్లకు తాకి షాక్ వచ్చే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి..వాటిని తాకకుండా విద్యుత్తు శాఖ వారికి తెలి యజేయాలి..వ్యవసాయ నిమిత్తం..మరియు గృహాలలో అతుకులు లేని నాణ్యమైన సర్వీస్ వైర్లను మాత్రమే ఉప యోగించాలి..తెగిపడిన. .వేలాడుతున్న..వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్తు తీగలను తాక రాద ని..వెంటనే సంబంధిత విద్యుత్తు సిబ్బందికి తెలియ చేయాలి..ఎవరికైనా పొరపాటున కరెంటు షాక్ సంభవి స్తే..ద గ్గరలోని వ్యక్తులు షాకు గురైన వ్యక్తిని..రక్షి ంచాలన్న ఆత్రుతతో ప్రమాదం సంబంధించిన వ్యక్తిని ముట్టుకోరాదని.. షాకుకు గురైన వ్యక్తిని..వేరు చేయడానికి విద్యుత్తు ప్రవహించని కర్ర..ప్లాస్టిక్ లాంటి వస్తువులను వాడడమేసరియై న పరిష్కారం..ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం..వ్యవసాయ పంపుసెట్ల ను వా డుతున్నప్పుడు కరెంటు మోటార్లను కానీ..పైపులను కానీ..ఫుట్ వాల్వులను కానీ ఏమర పాటుతో తాకకూడదు.. వ్యవసాయం పంపుసెట్ల ను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను..విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయ బడని పరికరాలు వల్లే జరుగుతాయని..ఎర్త్ చేయబడని మోటార్లు..స్టార్టర్లు జిఐ పైపులు..మరి ఫుట్ వాలులు తాకడం అత్యంత ప్రమాదకరం..డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ పార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం..రిపేరు చేయడము.. ఏబీ స్విచ్ లు ఆపరేట్ చేయడం..కాలిన తీగలను సరి చేయడం ప్రమాదకరం..మోటారు మరియు పంపుసెట్ల కు ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే సొంతంగా సరి చేద్దామని ప్రయత్నిస్తే.. ప్రాణ నష్టం జరగవచ్చు..మోటారు రిపేర్ తెలిసిన వారి చేతనే రిపేర్లు చేయించుకోవాలి..వర్షాలు కురిసినప్పుడు..తడిసిన విద్యుత్ స్తంభాల స్టే వైర్లు..తడి చిన విద్యుత్తు ఉపకరణాలను తాకరాదని..రైతులు.. వినియోగ దారులు విద్యుత్తు స్తంభాలు..

**విద్యుత్తు తీగలు..**

ట్రాన్స్ పార్మర్లు..సర్వీస్ వైర్లుపట్ల అప్రమత్తంగా ఉండాలి..

వాటిని తాకకుండా దూరంగా నడవాలని అన్నారు.విద్యుత్తును పొదుపుగా వాడి ఆర్థికంగా బలపడండి..విద్యుత్ ఏఈ ఉమాకాంత్ సూచనలు..ప్రస్తుత వేసవి కాలంలో విద్యుత్తు వినియోగం విపరీతంగా పెరగడం వల్ల డిమాండ్ పెరుగుతుంది. విద్యుత్తు శాఖ అ ధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా..

**విద్యుత్తు దుబారాను అరికట్టి..**

కరెంట్ బిల్లును తగ్గించుకోవచ్చు..తద్వారా ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చు.విద్యుత్తు ఆదా చేసే మార్గాలు.. పగటిపూట సహజ వెలుతురు..పగటిపూట కిరిటీలు తెరిచి ఉంచి..సహజమైన వెలుతురు..గాలిని ఉపయోగిం చుకోండి..లైట్లు ఆపి వేయండి. ఎల్ఈడి బల్బులు వాడకం : సాధారణంగా ఫిలమెంట్ బలుపుల కంటే..తక్కువ విద్యుత్తును ఉపయోగించే ఎల్ ఈడి బల్బులను..ట్యూబ్ లైట్లను వాడండి.

**ఉపకరణాలు ఆపివేయడం :**

గది నుండి బయటకు వచ్చేటప్పుడు ఫ్యాను..లైట్లు.. ఏసీలు ఆపివేయడం అలవా టు చేసుకోండి.స్టాండ్ బై మోడ్ వద్దు : టీవీ..కంప్యూటర్.. మ్యూజిక్ సిస్టం వంటి పరికరాలను రిమోట్ తో కాకుండా..మెయిన్ స్విచ్ తో ఆపేయండి..స్టాండ్ బైలో ఉన్న విద్యుత్ వృధా అవుతుంది.

**ఏసీ కూలర్లు సరైన వాడకం. :**

ఏసీ ఉష్ణోగ్రతను 24 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువ ఉంచడం ద్వారా.. విద్యుత్తును ఆదా చేయవచ్చు. రిఫ్రిజిరేటర్ నిర్వహణ : రిఫ్రిజిరేటర్ తలుపులను తరచుగా తెరవకండి..ఫ్రిజ్ వెనుక భాగంలో గాలి ఆడేలా ఖాళీ ఉంచండి.

**స్టార్ రేటింగ్ పరికరాలు :**

విద్యుత్ ఉపకరణాలను కొనేటప్పుడు ఫైవ్ స్టార్ రేటింగ్ ఉన్న వాటిని ఎంచుకోండి.విద్యుత్తు సమస్యల పరిష్కారం :విద్యుత్ సరఫరా లో అంతరాయం లేదా.. ఇతర సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1 912కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. విద్యుత్తు పొదుపుగా వాడటం..మనందరి బాధ్యత..ఇది మనకు ఆర్థిక ప్ర యోజనాలను ఇస్తుంది.



## రహదారి నిర్మాణం పూర్తి అయ్యేది ఎప్పుడు?

**22 ఏళ్లు దాటిన అసంపూర్తి రహదారి మార్గం!**

కారేపల్లి మే 2 ప్రభాతవార్త

ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద ప్రారంభించిన రహదారి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో నేటికీ ఒక కిలోమీటర్ పైన రహదారి మార్గంలో కంకర లేచి రైతులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుస్థితి ఇది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కారేపల్లి డోర్నకల్ రహదారి మార్గంలో గేట్ కారేపల్లి వయా అనంతారం గోవింద్ తండా గ్రామం మంగలి తండా వరకు గ్రామాలను కలుపుతూ 2004వ సంవత్సరంలో పి ఎం జి ఎస్ వై కింద 80 లక్షల వ్యయంతో రహదారి మార్గం నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే ఈ రహదారి మార్గంలో అనంతరం గ్రామం నుండి రైల్వే గేట్ వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల రహదారి మార్గం నిలిచిపోయింది 22 సంవత్సరాలు. దాటుతున్న ఇప్పటివరకు ఆగిపోయిన రహదారి మార్గం బీటీ నిర్మాణం చేపట్లేదు. దీంతో కంకర తేదీ రైతులు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో వెళ్లాలంటే వాహనాల టైర్లు పంచర్ కావాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఈ మార్గం ద్వారా గేట్ కారేపల్లి అనంతారం చీమల వారి గూడెం రేకులగూడెం రామకృష్ణాపురం గోవింద్ తండా మాదారం గ్రామాల ప్రజలు ప్రతినిత్యం రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జోక్యం చేసుకొని ఈ మార్గానికి త్వరితగతిన బీటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





## .ఆయుర్వేదంలో మామిడిపండు..

**రారాజువేసవిలో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.**

**ప్రభుత్వ ఆయుర్వేదం వైద్యాధికారి డాక్టర్ శంకర్.**

ఏన్కూరు,మే 02, ప్రభాతవార్త :

పండ్ల రారాజు..మామిడితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..! వేసవి వచ్చిందంటే ఎప్పుడెప్పుడు మార్కెట్లోకి వస్తుం దా అని ఎదురుచూసే పండు..మామిడిపండు.పిల్లలే కాదు..పెద్దలు కూడా మామిడి పండు కోసం ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తుంటారు..ఆయుర్వేదంలో మామిడి పండ్లను..పండ్ల రాజుగా మాత్రమే కాకుండా..అనేక ఔషధ గుణా లు ఉన్న ఫలంగా పరిగణిస్తారు.పండిన మామిడిపండు శరీరానికి..పోషణను అందించడమే కాకుండా..వాత మరి యు పిత్రదోషాలను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది.

**ఆయుర్వేద పరంగా మామిడి పండు ఉపయోగాలు :**

ఈ క్రింది విధంగా ఉంటాయని డాక్టర్ శంకర్ తెలియపరుస్తున్నారు.జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది..పండిన మా మిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది.శరీరాన్ని చల్లబరుస్తుంది.పోషణ ఇస్తుంది..మామిడి పండు ముఖ్యంగా పాలతో కలిపి తీసుకున్నప్పుడు..శరీరానికి చలదనాన్ని ఇవ్వడమే కాకుండా రక్త శుద్ధి మరియు..వర్ణాన్ని (చర్మకాంతిని) మెరుగుపరచడంలో అద్భుతమైన టానిక్ గా పనిచేస్తుంది .దోషాల సమతుల్యత :పండిన మామిడిపండు శరీరంలోని వాత పిత్ర..దోషాలను శాంతి పరుస్తుంది.అయితే కఫ దీనిని పరిమితంగా తీ సుకోవాలి.

**ఆరోగ్యకరమైన దాతువుల పెంపు :**

ఇది శరీరంలోని రస..రక్త..మాంస..మేధస్సు..అస్థి..మజ్జ..మరియు శుక్ర వంటి ఏడు దాతువులను బలపరుస్తుంది. కంటి ఆరోగ్యం ఇమ్యూనిటీ:ఇందులో ఉండే బీటా..కెరోటిన్ మరియు విటమిన్ సి..కంటి చూపును మెరుగుపరచడంలో మరియు పొడి భార కుండా కాపాడటంలో సహాయపడతాయి.

**హృదయ ఆరోగ్యము :**

మామిడి పండులో ఉండే పొటాషియం..మరియు మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి.మామిడిపండు తినేటప్పుడు ఆయుర్వేద సూచనలు తీసుకోవలసిన జాగ్రత్తలు..పాటించాలని ప్రభుత్వ ఆయుర్వేదం డాక్టర్ శంకర్ తెలియపరుస్తున్నారు.

**నాన పెట్టడం ముఖ్యం :**

మామిడి పండును తినే ముందు కనీసం 30 నిమిషాలు నీటిలో నానబెట్టాలి.ఇలా చేయ డం వల్ల పండు పైన ఉం డే ఫైటిక్ యాసిడ్ పోయి..వేడి తగ్గి..అదనపు పోషకాలు లభిస్తాయి.

**తినే విధానం:**

పండి న మామిడిపండును పా లతో లేదా.. వెన్నతో కలిపి తీసుకోవడం ఆయుర్వేదంలో శ్రేష్ఠంగా భావిస్తారు.

**ఏ సమయం లో తినాలి :**

భోజనంతో పాటు కాకుండా..పండ్లను విడిగా లేదా..మధ్యాహ్నం భోజనం తో పాటు కాకుండా..పండ్ల ను విడిగా లేదా మధ్యా హ్నం భోజనానికి ముందు తీసుకోవడం మంచిది.మామిడి పండును సరైన పద్ధతిలో పరి మితంగా తీసుకోవడం ద్వారా వేసవిలో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



## 6న ఆర్కే పురం లో బూడియ బాపు భోగ్ బండారో పుణ్య ఆరాధన కార్యక్రమం ఆంగోత్ రమేష్ సాధు

కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఈనెల 6న ఉదయం 10:30 గంటలకు బూడియ బాపు భోగ్ బండారో,పుణ్య ఆరాధన కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు ఆంగోత్ రమేష్ సాధు శనివారం తెలి పారు.అత్యంత భక్తి శ్రద్ధలతో, సాంప్రదా య బద్ధంగా ఆయా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.భక్తులు,గ్రామస్తు లు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు, అన్నదాకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేష్ సాధు కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించినట్లు తెలిపారు.



# భవిత పాఠశాల మరమ్మతుల్లో జాప్యం..

## - ఎంఈఓపై చర్యలకు అడిషనల్ కలెక్టర్ ఆదేశం

**ముదిగొండ ప్రభాతవార్త, మే 2:**

ముదిగొండ మండల పరిధిలోని రాఘవాపురం భవిత పాఠశాల మరమ్మతు పనుల్లో జాప్యం చోటుచేసుకోవడంపై అడిషనల్ కలెక్టర్ శ్రీజ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం పాఠశాలను సందర్శించిన ఆమె, పనుల పురోగతిని పరిశీలించి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనే మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ అమలులో నిర్లక్ష్యం కనబరిచినందుకు మండల విద్యాశాఖాధికారి రమణయ్యపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన పది రోజుల వేతనాన్ని కోత విధించడంతో పాటు అవసరమైతే బదిలీకి సిఫార్సు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిత పాఠశాల మరమ్మతుల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.3 లక్షలు మంజూరు చేసినప్పటికీ పనులు నెమ్మదిగా సాగడంపై అడిషనల్ కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. నిధులు సిద్ధంగా ఉన్నప్పటికీ పనుల్లో



ఆలస్యం జరగడం సమంజసం కాదని పేర్కొన్నారు. పనులను తక్షణమే వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించిన ఆమె, వచ్చే సోమవారం కల్లా మరమ్మతులన్నీ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని గడువు విధించారు. పనులు పూర్తయిన వెంటనే ఒకేసారి చెల్లింపు విధానంలో బిల్లులు విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ పార్వతి, వార్డు సభ్యులు మెట్టెల సతీష్, రమాదేవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అప్పయ్య సేవలు మరువలేనివి

## సిపిఐ మండల కార్యదర్శి యంగల

**బోనకల్, ప్రభాతవార్త:** సిపిఐ సీనియర్ నాయకులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ కొంగర అప్పయ్య సేవలు మరవలేనివని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కొంగర అప్పయ్య 29 వ వర్ధంతి సభను నిర్వహించారు. ముందుగా అప్పయ్య స్మారక స్థూపానికి యంగల ఆనందరావు, కుటుంబ సభ్యులు కొంగర రామారావు, కొంగర కృష్ణయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ అనాడు వరదల్లో బ్రాహ్మణపల్లి గ్రామం పూర్తిగా ధ్వంసమైందని, గ్రామ పునార్మిణంలో ఆయన కృషి అభినందనీయమన్నారు. అప్పయ్య 30 యేళ్ళ సర్పంచ్గా బడుగు, బలహీన వర్గాలకు నిష్పాక్షపాతంగా సేవలందించేవారన్నారు. నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచేవాడని,



ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల మన్ననలు పొందాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఏలూరి రమేష్, టిడిపి గ్రామ కార్యదర్శి పాటిబండ్ల సుబ్బారావు, సిపిఎం శాఖ కార్యదర్శి పారుపల్లి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన రైతాంగాన్ని ఆదుకోవాలి....

## కళ్ళల్లో ఉన్న మొక్కజొన్నలు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి...

## గోడౌన్‌లకు లారీల ద్వారా తరలించాలి..

## లారీల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి...

## దగ్ధమైన ట్రాక్టర్ రైతుని ఆదుకొని పరిహారం అందించాలి...

**చింతకాని ప్రభాతవార్త మే 2:**



అగ్నికి ఆహుతై నా రైతాంగాన్ని ప్రభుత్వ వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలనీ మధుర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు తెలిపారు మండల పరిధిలోని అగ్ని ప్రమాదం లో కాలిపోయిన పంటలను నరసింహాపురం చింతకాని గ్రామాల్లో పరిశీలించడం జరిగింది...ఈ సందర్భంగా సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ చింతకాని మండలంలో నరసింహాపురం చింతకాని తిమ్మినేనిపాలెం నాగిలి గొండ బస్వాపురం గ్రామాల్లో అగ్ని ప్రమాదం జరిగి మొక్కజొన్న పంట కాలిపోయిందని సుమారు ఒక 50 ఎకరాల్లో పంట నష్టం జరిగిందనీ ఆయన అన్నారు పామాయిల్ తోటలో దగ్ధం అయిపోయినాయనీ ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు మొక్కజొన్న పంట మొత్తం కళ్ళల్లో ఉందనీ.. సరిగా కాటాలు వేయట్లేదనీ వేసిన కాటాలు లారీలు రావడం లేదనీ వారు అన్నారు రైతులు అధికారులను అడిగితే లారీలు రానిది మేము ఏమీ చేయలేమని సమాధానం చెబుతున్నారనీ ఆయన మండిపడ్డారు కాటాలు వేసి నెలరోజులు అవుతున్న గోడౌన్లకు తరలించడం లేదనీ పంట కళ్ళల్లోనే ఉండటం వల్ల అకాల వర్షాలకు ఈదురు గాలులకు అగ్ని ప్రమాదాలకు పంట ఆగమైపోతుందని రైతులు భయాందోళన గురవుతున్నారు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన అధికారుల పైన ఉందని కానీ అధికారులు రైతు పండించిన పంటలు కొనుగోలు పైన ప్రకటనలకు ప్రారంభోత్సవాలకే పరిమితం అయిపోయి పంట కొనుగోలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ ఎక్కడ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రభుత్వం కూడా రైతులని గాలికి వదిలేసిందని ఇది సరైనది కాదన్నారు రైతు ప్రభుత్వమాని చెబుతున్నటువంటి ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పాలు చేయడం సరైనది కాదని చెప్పారు నష్టపోయిన అగ్ని ప్రమాదానికి గురైన రైతాంగ నాదుకొని ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని తక్షణం అధికారులు కాలిపోయిన పంటను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు అందించాలని పరిహారం అద్దే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు పొలం దునటానికి వచ్చిన ఒక రైతు ట్రాక్టర్ నిలువునా ఖాళీ బూడిద అయిపోయిందని ఆ రైతును ఆదుకోవాలని రైతుకు నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నన్నక కృష్ణమూర్తి దేశభయిన ఉపేందర్ రైతు సంఘం మండల అధ్యక్షుడు మడిపల్లి కిరణ్ బాబు గడ్డం కోటేశ్వరరావు ఉప్పెల్లి నాగేశ్వరరావు కొంపెల్లి శ్రీనివాసరావు మేకపోతుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## ప్రజా పాలన ప్రగతి నివేదికలో అధికారులు ప్రజా ప్రతినిధులు..

**మధిర మే 2 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతున్నదని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి నివేదిక నియోజకవర్గ స్థాయి సభను పట్టణంలోని పీవీఆర్ఎస్ కళ్యాణమండపంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేకించి విద్య వైద్యం పారిశుధ్యం తాగునీటి సమస్య తోపాటు ప్రజలకు సంబంధించి పెన్షన్లు రేషన్ కార్డులు రైతు భరోసా రైతు బీమా కల్యాణ లక్ష్మి తదితర సంక్షేమ పథకాల విషయంలో దరఖాస్తులను స్వీకరించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు తమ తమ నివేదికలను, ప్రజల నుండి వచ్చిన వినతులకు సంబంధించి విచారణ పరిస్థితులు వివరించారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రివర్గ సమిష్టి కృషి నిర్ణయాలతో ప్రజలకు అవసరమైన పాలన కొనసాగుతున్నదన్నారు. ఈ క్రమంలోనే ప్రజా ప్రభుత్వం ఈఏడాది మార్చి 6 నుంచి జూన్ 12వరకు 99





రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"ను అమలు చేస్తున్నదన్నారు . ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడానికి ఈ కార్యక్రమ కార్యాచరణను రూపొందించడం జరిగింది అన్నారు. ప్రజలు రైతులు గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న గ్రామ సభలలో పాల్గొనివిద్య, ఆరోగ్యం, వ్యవసాయం సంబంధిత అంశాలతో పాటు ప్రతి ఒక్క కుటుంబానికి సంబంధించి ఏదైనా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. గత పాలకులకు భిన్నంగా ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తున్నదని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి అండగా నిలవాలని ఏఎంసీ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మధిర ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ అరగేల సంపత్ కుమార్, విద్యుత్ శాఖ డిఈ బండి శ్రీనివాసరావు, మధిర పట్టణ రూరల్ సిఐలు దోమల రమేష్ డి మధు, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, ఐలూరు సత్యనారాయణ రెడ్డి, మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోన ధనికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు తాసిల్దారులు రెవెన్యూ వ్యవసాయ వైద్యశాఖ విద్యాశాఖ పంచాయతీరాజ్ శాఖ అధికారులు అధికారులు, గ్రామ సర్పంచులు మధిర మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మధిర విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాలు

**మధిర మే 2 ప్రభాతవార్త:**

తెలంగాణఎస్పీడీసీఎల్ కంపెనీ ఆదేశానుసారం శనివారం మధిర సబ్ డివిజన్ స్థాయిలో మధిర పట్టణం, మధిర రూరల్, ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ల పరిధిలో భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. అన్ని సెక్షన్ కార్యాలయాల్లో సంబంధిత ఏఈలు తమ సిబ్బందికి తగు సూచనలు తెలియజేస్తూ విద్యుత్ సరఫరా లో లోపాలు తలెత్తినప్పుడు, నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేటప్పుడు, ఇతర విద్యుత్తు మరమ్మతులు నిర్వర్తిస్తున్నప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది శాఖ పరంగా సూచించిన అన్ని భద్రత ఉపకరణాలు కచ్చితంగా ఉపయోగించి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించవలసిందిగా కోరారు. అదేవిధంగా వినియోగదారులు విద్యుత్ వాడకంలో ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు పాటించే



విధంగా సూచనలు చేయాలని సిబ్బందిని కోరారు. సబ్ డివిజన్ స్థాయిలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మధిర పట్టణం, మధిర రూరల్, మామునూరు, ఎర్రుపాలెం సెక్షన్ల ఏఈలు ఎస్. అనిల్ కుమార్, ఎస్. మైథిలి, వి. గణేష్, జి. అనూష లు పాల్గొని సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు సెక్షన్ల పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది ఆయా సెక్షన్ కార్యాలయాల్లో పాల్గొని భద్రతా ప్రమాణాలు తప్పక పాటిస్తామని ప్రమాణాలు చేశారు.

# పదో తరగతి ఫలితాల్లో త్రివేణి పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**- 592 మార్కులతో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన అక్షయ శివాని**

**- అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని**

**లక్ష్మీదేవిపల్లి, మే 2 ప్రభాతవార్త:** ఇటీవల విడుదలైన తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ర్యాంకులతో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని బి. అక్షయ శివాని 592 మార్కులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే పి. అక్షయ్, కె. వర్షిత 586 మార్కులతో జిల్లాలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖీ90 రోజుల అభివృద్ధి ప్రణాళికఖీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా పాల్గొని విద్యార్థులను సాదరంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి కొత్తగూడెం పేరును నిలబెట్టిన విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థులను ఇంతటి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన పాఠశాల యాజమాన్యాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణికృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్లు జి. జగదీష్, ఎం. కోటేశ్వరరావు, త్రివేణి పాఠశాల డైరెక్టర్ జి. వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ కె. మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, స్కూల్ ఇంచార్జ్ లు శ్రీకాంత్, హనుమంతరావు పాల్గొన్నారు. విద్యార్థుల అద్భుత విజయానికి వారు సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

# గుండెపోటుతో హోంగార్డ్ సురేష్ మృతి...

**నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, మే 2 ప్రభాతవార్త:** కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ కు శనివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స అందిస్తుండగానే సురేష్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృత హాస్పిటల్ లో ఉన్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ మృతదేహానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నివాళులర్పించారు. ఎల్లప్పుడూ చురుకుగా విధులు నిర్వర్తించే సురేష్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం పట్ల ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని



వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తదుపరి కార్యక్రమాలను దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించారు.

# పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు

**ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వ సాయం కొండంత అండ**

**స్వయం సహాయక సంఘాల రుణాలతో మహిళా సాధికారత సాధ్యం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**చుంచుపల్లి, మే 2 ప్రభాతవార్త:**

ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వ సాయం కొండంత అండగా నిలుస్తోందని, పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం చుంచుపల్లి మండలంలోని కమ్మ సత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు సుమారు రూ. 6.22 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 86 మందికి రూ. 86.09 లక్షల విలువైన చెక్కులను అందజేశామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల రుణాలతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆకాంక్షిస్తూ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 49 సంఘాలకు రూ. 5.25 కోట్ల రుణాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసా అని, నియోజకవర్గంలోని 72 మంది బాధితులకు రూ. 35



లక్షల విలువైన వైద్య సహాయం మంజూరైందని వివరించారు. ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందడమే నిజమైన అభివృద్ధి అని, అర్హులైన ఏ ఒక్కరూ నష్టపోకుండా పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిధులను మంజూరు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి పేదవాడి కష్టంలో పాలుపంచుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డిఓ మధు కమిషనర్ సుజాత సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, మండల అధికారులు పుల్లయ్య, సుభాషిణి, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి

**డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, మే 2 ప్రభాతవార్త:**

విద్యార్థులు పట్టుదలతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని, పుట్టిన గడ్డకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పాత పాల్వంచకు చెందిన బూసి శ్రీను కుమార్తె బూసి రమ్యప్రియ పాత పాల్వంచ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివి 491 మార్కులతో పాఠశాల ఫస్ట్ వచ్చిన సందర్భంగా, పాత పాల్వంచ 46వ డివిజన్ పాత పాల్వంచ గడియకట్టకు చెందిన రౌతు మల్లేష్ కుమారుడు రౌతు గణేష్ సత్తుపల్లిలోని కేపీఆర్ గౌతమ్ స్కూల్ లో చదివి 526 మార్కులు సాధించగా, పాత 46వ డివిజన్ కు చెందిన కొండూరి లక్ష్మణ్ కుమారుడు కొండూరి అజయ్ పాత పాల్వంచ



జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో చదివి 388 మార్కులు సాధించగా, వీరికి కొత్వాల తో పాటు సతీమణి 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు విద్యార్థులకు శాలువా కప్పి, స్వీట్లు తినిపించి అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... తల్లిదండ్రులు విద్యార్థులను ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషి తోనే మెరుగైన ఫలితాలు సాధ్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నీట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి...

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 2 ప్రభాతవార్త:** ఈనెల 3వ తేదీ ఆదివారం



నిర్వహించబడనున్న నీట్ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు చేశామని, అభ్యర్థులు, తల్లిదండ్రులకు సహాయార్థం జిల్లా కాల్ సెంటర్ నంబర్ 9392919743 ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లాలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడగా, అన్ని కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులకు ఇబ్బందులకు గురికాకుండా తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కాల్ సెంటర్ ఆదివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, పరీక్షకు సంబంధించిన ఏవైనా సహాయం లేదా సమాచారం అవసరమైతే పై నంబర్ను సంప్రదించవచ్చని తెలిపారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బీఎన్ఎస్ఎస్ అమలు**

**ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, మే 2 ప్రభాతవార్త:**



ఆదివారం జరిగబోయే నీట్ 2026 ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని మొత్తం 03 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. సింగరేణి ఉమెన్స్ కళాశాల (కొత్తగూడెం), రామచంద్ర డిగ్రీ కళాశాల (లక్ష్మీదేవిపల్లి), సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల (కలెక్టరేట్ ఎదురుగా) లలోని పరీక్షా కేంద్రాల్లో జరగబోయే ఈ పరీక్షకు జిల్లా నుండి 1048 అభ్యర్థులు హాజరు కానున్నట్లు వెల్లడించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు, సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం, పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 030526 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మొండికుంట వారాంతపు సంత గ్రాండ్ సక్సెస్

**సర్పంచ్ మర్రి సంధ్య చేతుల మీదుగా సంత ప్రారంభం**

**గ్రామంలో కళకళలాడిన సంత..**

**ప్రజల నుంచి విశేష స్పందన**

**అశ్వాపురం,ప్రభాతవార్త,మే 02:**



అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో వారాంతపు సంత ఘనంగా ప్రారంభమై గ్రామానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. గ్రామ ప్రజలకు తక్కువ ధరల్లో నిత్యావసర వస్తువులు, తాజా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ సంతకు మొదటి రోజునే విశేష స్పందన లభించింది. ఈ వారాంతపు సంతను గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు పాల్గొని సంత ప్రారంభానికి మద్దతు తెలిపారు. ప్రారంభోత్సవ సమయంలో



గ్రామస్తులు, వ్యాపారులు పెద్ద ఎత్తున హాజరై సంతకు ఆకర్షణీయమైన వాతావరణాన్ని తీసుకొచ్చారు. ఉదయం నుంచే చిరు వ్యాపారులు తమ తమ సరుకులతో సంత ప్రాంగణానికి చేరుకుని దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, గృహోపకరణాలు వంటి వివిధ వస్తువులు అందుబాటులో ఉండడంతో ప్రజలు ఆసక్తిగా కొనుగోళ్లు జరిపారు. గ్రామ పరిసర ప్రాంతాల నుండి కూడా వ్యాపారులు రావడం వల్ల సంత మరింత రద్దీగా మారింది. సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ,"గ్రామ ప్రజలకు తక్కువ ధరల్లో మంచి నాణ్యమైన వస్తువులు అందించడమే ఈ సంత లక్ష ్యం. ప్రతి శనివారం ఈ సంతను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తాం" అని తెలిపారు. అలాగే స్థానిక వ్యాపారులకు ఇది మంచి అవకాశమని, వారి ఆదాయం పెరగడానికి ఈ సంత తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ సంతపై సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామంలోనే తక్కువ ధరలకు సరుకులు లభించడం ఎంతో సౌకర్యంగా ఉందని చెప్పారు. ఈ వారాంతపు సంత గ్రామ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు గ్రామంలో ఉత్సాహభరితమైన వాతావరణాన్ని సృష్టిస్తోంది.

## ఎస్ఎస్సి ఉత్తీర్ణులను అభినందించిన సర్పంచ్

**అశ్వాపురం, ప్రభాతవార్త మే 02;**

రామచంద్రాపురం గ్రామంలో వివిధ పాఠశాలల్లో పదవ తరగతి విద్యను అభ్యసించి ఇటీవల వచ్చినటువంటి ఫలితాలలో గ్రామపంచాయతీలోని 13 మంది విద్యార్థులకు 13 మంది ఉత్తీర్ణులైన విద్యార్థులను గ్రామపంచాయతీ సర్పంచ్ బురెడ్డి స్వాతి ఘనంగా సత్కరించారు. వారికి కాలేజీ బ్యాగులను బహుకరించి, ఎండ తీవ్రతను వేడిని దృష్టిలో పెట్టుకొని వారి తల్లిదండ్రులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లాలని, విద్య తోటే సామాజిక అభివృద్ధి సాధ్యమని విద్యార్థులకు తెలిపారు. విద్య పట్ల గ్రామ అభివృద్ధి పట్ల సర్పంచ్‌కి ఉన్న శ్రద్ధను విద్యార్థుల తల్లిదండ్రులు



ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా దంచి కురిసిన వాన..

**వడగళ్ల వాన బీభత్సం.. ఇళ్లు, పంటలకు భారీ నష్టం**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 02;**



అశ్వాపురం మండల వ్యాప్తంగా అకస్మాత్తుగా కురిసిన అకాల వర్షం, వడగళ్ల వానతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మొండికుంట గ్రామంలో భారీగా కురిసిన వర్షం, ఈదురు గాలులతో గణనీయమైన నష్టం సంభవించింది. వడగళ్ల వానతో పాటు బలమైన గాలులు వీచడంతో గ్రామంలో పలుచోట్ల చెట్లు విరిగిపడగా, విద్యుత్ సరఫరా కూడా అంతరాయం కలిగినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన గాడుదుల ముత్తిలింగం ఇంటిపై ఉన్న రేకుల కప్పు బలమైన గాలులకు తట్టుకోలేక అమాంతం ఎగిరిపోవడంతో ఇంటి లోపల ఉన్న సామాన్లు పూర్తిగా తడిసిపోయాయి. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై తాత్కాలికంగా పొరుగింట్లో ఆశ్రయం పొందినట్లు సమాచారం. ఇదే తరహాలో గ్రామంలోని మరికొన్ని ఇళ్లపై కూడా కప్పులు దెబ్బతినడం వల్ల ప్రజలు ఇబ్బందులు



ఎదుర్కొన్నారు. అకాల వర్షం కారణంగా రైతులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేసవి పంటల పనుల్లో నిమగ్నమైన రైతులకు ఈ వర్షం తీవ్ర నష్టం కలిగించిందని వారు చెబుతున్నారు. వడగళ్ల వాన కారణంగా పంటలు నేలమట్టమయ్యే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. అదేవిధంగా పొలాల్లో కోతకు సిద్ధంగా ఉంచిన, కల్లాల్లో ఆరబోసిన ఒడ్లు కూడా పూర్తిగా తడిసి రైతులకు తీవ్ర నష్టం కలిగినట్లు తెలిసింది. పలుచోట్ల చెట్లు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. విద్యుత్ లైన్లు దెబ్బతినడంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు గ్రామాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి, అవసరమైన సహాయం అందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**మణుగూరులో కట్టు, మొట్ల వాగుల రిటైనింగ్ వాల్**

**నిర్మాణానికి భూమి పూజ**

**పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 02:**

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీలో రూ.4 కోట్లతో నిర్మించే కట్టు, మొట్ల వాగుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కట్టు, మొట్ల వాగుల ఉధృత ప్రవాహం కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఈ రిటైనింగ్ వాల్ నిర్మాణం కీలకంగా మారనుందన్నారు. వాగుల తీర



ప్రాంతాలకు భద్రత వరద ముప్పు నివారణ, పరిసర కాలనీల రక్షణ శాశ్వత మౌలిక వసతుల అభివృద్ధిప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలోపభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 02:**



ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరులోని డీవీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనీ, పనుల్లో ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పరిపాలనలో పారదర్శకత ఉండాలని అన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల వద్దకే పరిపాలన చేరడం అని పేర్కొంటూ, 99 రోజుల ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధికారులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, నియోజకవర్గ అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 02:**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మణుగూరు, పినపాక మండలం ఏడూళ్ల బయ్యారంలో రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడంతో వారిని ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. లింగాల కల్పితరెడ్డి 586, జి. నక్షత్ర కృతి 577, బి. ధనలక్షి ్మ 576, పి. మురళీకృష్ణ 572, సాయి సుజిత్ 572, శామ్యూల్ 564, మహమ్మద్ పాషా 564, అశ్వత్ సాయి 564, డి. హరిణి 560 మార్కులు సాధించినట్లు అదేవిధంగా మరో 45 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



# సమన్వయంతో పనిచేసి సత్ఫలితాలు సాధించాలి

## !! ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:**

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణతో సత్ఫలితాలు సాధించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని శ్రీ చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే జారే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజలకు మరింత మేలైన పాలన అందించాలనే లక్ష ్యంతో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే





ప్రతి కార్యక్రమాలను అధికారులు అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని, ప్రజాపాలనపట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యం, ఆరోగ్యం, అరైవ్ అలైవ్ (రోడ్డు భద్రత), సంక్షేమం, పిల్లల రక్షణ డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసే ఈ ప్రణాళికలో అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా అందరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అధికారులు మరింత శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రజాప్రతినిధుల సహకారంతో స్థానికంగా చేయవలసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను అందజేస్తే, ప్రాధాన్యత ఆధారంగా ప్రభుత్వం నిధులను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా దిలీప్ రెడ్డి

**అశ్వారావుపేట రూరల్, మే 2 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీకి నూతన కమీషనర్‌గా తూడి దిలీప్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం,



సల్కెలపురం గ్రామానికి చెందిన దిలీప్‌రెడ్డి 2024!!25గ్రూప్!!1కి ఎంపిక ˘య్యారు. కాగా ప్రభుత్వ నూతన బదిలీల్లో భాగంగా ఆయన అశ్వారావ ్రపేట మున్సిపల్ కమీషనర్‌గా నియామకం కాగా ఇప్పటి వరకూ కమీషనర్‌గా పనిచేసిన నాగరాజు నూతన కమీషనర్ దిలీప్‌కు పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలు అప్పగించారు. ఇదిలా ఉండగా నూతన కమీషనర్‌కు పలువురు స్వాగతం పలుకగా బదిలీ కాబడిన నాగరాజుకు మున్సిపల్ సిబ్బంది సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అమ్మసేవా సదనంకు వితరణ

**అశ్వారావుపేట అర్బన్, మే 2 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేట అమ్మ సేవాసదనం వ ద్ధాశ్రమానికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, రూ.40 వేల విలువచేసే వాషింగ్ మిషన్ ఇప్పించుటకు అమ్మ సేవాసదనం బాధ్యులకు చెక్ అందజేశారు. వేముల నాగేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు వేముల సూర్య ప్రకాష్ లైన్స్ క్లబ్ నెంబర్ ద్వారా చెక్కు ఏర్పాటు చేసి, వ ద్ధులకు శనివారం మద్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే వస్తువులు లైన్స్ క్లబ్ తరఫున సమకూర్చటం జరిగిందని, ఇదే విధంగా భవిష్యత్తులో ఆశ్రమంలో కరెంట్ పోయినా కూడా ఉండే విధంగా సోలార్ సిస్టం ని ఇవ్వటానికి కార్య చరణ రూపొంది స్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అశ్వారావుపేట అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, జోనల్ చైర్పర్సన్ దోపుగుంట్ల దుర్గారావు, కోటగిరి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.




# దమ్మపేటలో కామ్రేడ్ యార్లగడ్డ భాస్కరరావు ద్వితీయ వర్ధంతి

**దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ యార్లగడ్డ భాస్కర్ రావు ద్వితీయ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కౌన్సిల్ సభ్యులు పాల్గొనగా యార్లగడ్డ ఈశ్వరరావు మాట్లాడుతూ భాస్కర్ రావు చేసిన గొప్ప గొప్ప పనులు గురించి ఉద్యమాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ముందుగా ఆయన పార్టీ స్థూపం దగ్గర జండాను ఆవిష్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఆయన ఆశయాలను సాధించడం కోసం నిరంతరం పోరాడే యువకులను తయారు చేసి నిరుపేదలకు అండగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు. యార్లగడ్డ కుమారుడు మణికంఠ మాట్లాడుతూ ఆయన స్ఫూర్తితో నిరంతరం ప్రజల మధ్యలో మెలిగే వ్యక్తిగా నేను ఉంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కౌన్సిల్ సభ్యులు తంగెలమూడి శివకృష్ణ, రాపోల్ శ్రీమన్నారాయణ, దొంగ లక్ష్మీ ్మనారాయణ, గొర్రెపాటి బసవయ్య, వాడే వీరస్వామి పాల్గొన్నారు.






# మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన ఆలపాటి

**దమ్మపేట రూరల్ మే 2 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి



రామచంద్ర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాదులో మంత్రిని కలిసిన ఆలపాటి తెలంగాణ ఆయిల్ ఫామ్ ఓయి ఆర్ 20.01 పర్సెంట్ ఆధారంగా ఆయిల్ ఫామ్ గెలలు టన్ను రూ :23,501/ నిర్ణయించడంతో ఆయిల్ ఫామ్ రైతులు ఆనందం వ్యక్తం చేశారని మంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓ ఈ ఆర్ 18 పర్సంటేజ్, తెలంగాణ ఆయిడ్ ఫెడ్ 20.01 ఉన్న పర్సెంట్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఫామ్ ఆయిల్ ధర పెరగడంతో ఆంధ్రప్రదేశ్ రైతులు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచే విధంగా చేపడుతున్న చర్యలను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలపాటికి వివరించారు. పామాయిల్ గెలలు ధర పెరుగుదల సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల తరఫున ఆలపాటి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# యువతకు ఉపాధి అవకాశాలు

**దమ్మపేట, రూరల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

ఖమ్మం ఎస్సార్ గార్డెన్స్ లో ఈనెల 4వ తేదీన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాకా రమేష్ ప్రకటన ద్వారా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి



సారాధ్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో 4 తేదీన ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్స్ లో జాబ్ మేళా ఏర్పాటు చేశారు. జాబ్ మేళలో సుమారు 80 కంపెనీలు పాల్గొని, 3200 మంది యువతి ,యువకులకు ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్టు తెలిపారు. కావున అశ్వరావుపేట, దమ్మపేట మండలాల పరిధిలోని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళలో పాల్గొనదలచిన యువతి, యువకులు వెబ్సైట్లో వివరాల నమోదు చేసుకోవాలన్నారు.

# తిరునాళ్ళ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, మే 2 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గండుగులపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ నాగెళ్ల ముత్యాలమ్మ, శ్రీ కనకదుర్గమ్మ తిరునాళ్ళ జాతర మీజుతిత్స వంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆరఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మెచ్చా పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శేషుబాబు, తుమ్మల లక్ష ్మణ్ రావు, మండవ సత్య, అప్సాని రమేష్, ధనేకుల కృష్ణారావు, కుకలకుంట వెంకటేశ్వర్లు, గాంధీ, కూచిపూడి చందర్ రావు, కుసంపూడి నరేష్, తుమ్మల శంకర్ రావు, ఎర్ర వసంతరావు ,నరకుల్ల కృష్ణారావు, తుమ్మల ఉమా, ఏడుకొండలు, రమణారావు, పుల్లారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వైరా టౌన్ మే 2 (ప్రభాతవార్త)

వైరా నియోజక వర్గ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల అభివృద్ధి పనులపై నియోజక వర్గ స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర, డిపిఓ రాంబాబు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. రైతుల పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఇబ్బందులు పడవద్దు అని అన్నారు. రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని రైతును రాజు చేసేందుకు రైతులకు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేసింధని అన్నారు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం అప్పులు తీర్చుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామాలను పట్టణాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేస్తుందని అన్నారు. మరల వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. ప్రతి సమస్యని పరిష్కరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు కీ అందే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. రైతుల పండించిన మొక్కజొన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబాద్ ఎంపీ బలరాం నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మార్కెట్ చైర్మన్ గంగారావు, లచ్చి రామ్ నాయక్, డిపిఓ రాంబాబు, డీఎల్పిఓ తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో సక్రు నాయక్ జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, బొర్రా రాజశేఖర్, పమ్మీ అశోక్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు లో ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయకపోవడం వల్ల రైతులకు ఇక్కట్లు

**కొనుగోలు వేగవంతం చేయాలి**

**ట్రాన్స్పోర్ట్, దిగుమతి సమస్యలు పరిష్కారం చేయాలి**

**సమీక్షా సమావేశాలు, రివ్యూ లకే మంత్రులు పరిమితం**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

వైరా టౌన్ మే 2 (ప్రభాతవార్త)

ఖమ్మం జిల్లా లో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి లపై మంత్రుల స్పందన సక్రమంగా లేదు అని, సమీక్షా సమావేశాలు రివ్యూ లకే మంత్రులు పరిమితం కాకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతులు సమస్యలు పరిశీలించి పరిష్కారం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం అష్ణగుర్తి , వల్లా పురం గ్రామాల్లో తెలంగాణ రైతు సంఘం, సిఐటియు సంయుక్త గా కార్మిక, కర్షక ప్రదర్శనలు నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిఐటియు జిల్లా నాయకులు బాజోజ్ రమణ, రైతు సంఘం జిల్లా నాయకులు బాణాల శ్రీనివాసరావు మాట్లాడారు. అమెరికా ,భారత ట్రేడ్ డీల్ రైతులకు మరణశాసనం అవుతుంది అని అమెరికా నుంచి దిగుమతి సుంకాలు లేకుండా వ్యవసాయ ఉత్పత్తులు మనదేశంలో కి అనుమతి ఇవ్వడం ద్వారా రైతులను దెబ్బతీసుందున్నారని అన్నారు. అమెరికా ఒత్తిడి వల్ల వరి, మొక్కజొన్న, పత్తి పంటలను సాగు చేయకుండా రైతులను నిరుత్సాహ పరిచే కుట్ర లో భాగంగా రబీ సీజన్లో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు పై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది అని అన్నారు, ఆంక్షలు లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కు అవసరమైన ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయకపోవడం వల్ల గన్ని సంచులు లారీలు అవసరమైన మేరకు సరఫరా లేక, గోదాములు దగ్గర దిగుమతి సకాలంలో పూర్తి కాక రైతుల పై అదనపు భారం పడుతుందని అన్నారు. మంత్రులు, అధికారుల చేతుల్లో లేకుండా పోయింది అని అన్నారు. ధాన్యం కొనుగోలు కూడా నామమాత్రంగా జరుగుతుంది అని మిల్లర్లు క్వింటాళ్ల ధాన్యం కు ఐదు నుంచి పది కేజీల తరుగు తీసి వేయిటకు అంగీకరించిన రైతులు దగ్గర మాత్రమే కొనుగోలు చేస్తున్నారు అని. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు అలంకార ప్రాయంగా ఉన్నాయి అని అన్నారు. యుద్ధప్రాతిపదికన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు పూర్తి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అష్ణగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చింత నిప్పు చలపతిరావు, సొసైటీ వైస్ చైర్మన్ కోణితెన కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు చిత్తారు నాగరాజు, ఎస్ కె మజీద్, నారాయణ గుత్తా పద్మా, నవీన్, లక్షణ్, మురళి, ప్రవీణ్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.






# మొక్కే నాటితే.. రాశులై పండింది

## 'హరితహారం' ఫలాల తో సామాన్యుడి విజయం!..

కారేపల్లి, మే 2 ప్రభాతవార్త

నేడు వాతావరణ ప్రతికూల పరిస్థితులకు ప్రధాన కారణం చెట్లను నరికి వేయడం అడవుల జాడ లేకుండా లేకుండా పోవడం మనం తెలుసుకున్న విషయం. ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపెట్టడం ఒక ఎత్తు అయితే, వాటిని ప్రజలు బాధ్యతగా స్వీకరించినప్పుడు అద్భుతాలు ఎలా జరుగుతాయో చెప్పడానికి సింగరేణి మండలం రామలింగాపురం(కారేపల్లి క్రాస్ రోడ్)లోని ఈ ఘటనే నిదర్శనం. హరితహారం పేరిట ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అడవుల పెంపకానికే పరిమితం కాలేదు, అనేక కుటుంబాల పెరటి సంపదగా కూడా మారింది. హరితహారం పేరుతో గ్రామపంచాయతీ అందజేసిన కొబ్బరి చెట్టు ను పి నాగేశ్వరరావు కుటుంబం తన ఇంట్లో. నాటారు. నేడు నా కుటుంబానికి ఆదాయ వనరుగా మారిన వైనం. నాడు ఒక చిన్న మొక్క.. నేడు ఆ రాశే ఒక లె!కొన్నేళ్ల క్రితం హరితహారంలో భాగంగా ఇంటి ముందు నాటిన ఒక చిన్న కొబ్బరి మొక్క, నేడు ఆ ఇంటికి కల్పవృక్షమై నిలిచింది. ఆ ఇంటి యజమాని చూపిన శ్రద్ధ, నిత్యం అందించిన సంరక్షణతో ఆ మొక్క నేడు గగనమంత ఎత్తుకు ఎదిగి, పచ్చని కొబ్బరి బోండాల రాశులను కురిపిస్తోంది. చేతికి అందిన దిగుబడిని చూసి ఆ ఇంటి సభ్యుల ఆనందానికి అవధులు లేవు. ఒక్క మొక్క. ఈ' హరిత'విజయం కేవలం కొబ్బరికాయలకే పరిమితం కాలేదు. తాజా కొబ్బరికాయలు ఇంటి అవసరాలు తీర్చడమే కాకుండా, ఒక చిన్నపాటి ఆదాయ వనరుగా మారాయి. అదే చెట్టు నుండి వచ్చిన ఎండిన ఆకులతో నేడు ఆ కుటుంబంతో పాటు చుట్టుపక్కల ఇళ్లవారు స్వయంగా కొబ్బరి చీపుర్లను తయారు చేసుకుంటున్నారు. అంతేకాదు కాయల నుండి ఒలిచిన కొబ్బరి పీచును ఎండబెట్టి శీతాకాలంలో స్నానానికి కట్టెల పొయ్యి ద్వారా నీళ్లు వేడి చేసుకునేందుకు ఉపయోగిస్తున్నారు'వ్యర్థం' అనుకున్న ప్రతిదీ ఇక్కడ 'అర్థం'(ఆదాయం)గా మారుతోంది. చాలా చోట్ల నాటిన మొక్కలు సంరక్షణ లేక ఎండిపోతున్న తరుణంల, కారేపల్లి మండలం క్రాస్ రోడ్ లోని ఈ ఉదంతం పర్యావరణ ప్రేమికులకు ఒక పాఠం. ఒక మొక్కను నాటడం అంటే కేవలం గుంత తీయడం కాదు, ఆ మొక్కతో పాటు ఒక ప్రాణాన్ని పెంచడం అని ఈ కుటుంబం నిరూపించింది. హరితహారం లక్ష్యం కేవలం పచ్చదనం కాదు, అది సామాన్యుడికి అందించే ఒక దీర్ఘకాలిక ఆస్తి అని ఈ కొబ్బరి చెట్టు చాటి చెబుతోంది. నేడు పచ్చని ఆకులతో, నిండుగా ఉన్న కాయలతో కళకళలాడుతున్న ఆ ఇంటి ముందర దృశ్యం, చూసే బాటసారులకు కూడా "మనం కూడా మొక్కలు నాటాలి" అనే స్ఫూర్తిని కలిగిస్తోంది. ప్రభుత్వ సంకల్పానికి, సామాన్యుడి శ్రమ తోడైతే ఫలితాలు ఇలాగే ఆకాశమంత ఎత్తులో ఉంటాయని చెప్పక తప్పదు.





# గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి.

**గార్ల ఓడ్డు దేవాలయంలో వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు.**

ఏన్కూరు, మే 02, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి స్వయంభు దేవాలయంలో శ్రీ లక్ష్మి నర సింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తిరువీధి ఉత్సవం( ఊరేగింపు) అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారు జామునే 6:00 గంటలకు అర్చకులు ఆలయానికి తెరిచి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని సుప్రభాత సేవతో మేలు కొలిపారు. అనంతరం తిరువారాదన నిర్వహించి ఉదయము ఆరిగింపు చేపట్టారు. ప్రధాన ఆలయ గర్భగుడిలో స్వయంభు ఉత్సవ మూర్తులకు.. పంచామృతాలతో అభిషేకం జరిపారు. స్వామివారికి నిజాభిషేకం.. తులసి.. సహస్రనామార్చన.. అమ్మవారికి కుంకుమార్చన చేపట్టారు. నాలు గో రోజు స్వామివారి అలంకరణ సేవతో యాగశాల ప్రవేశం జరిగింది. యాగశాలలో ద్వారా.. తోరణ పూజ.. మూర్తి కుంభారాధన.. చతుస్థానార్చన.. శ్రీ లక్ష్మీ నరసింహ సుదర్శన.. నరసింహ స్వామి మంత్ర హోమము.. నిర్వహించి నిత్య పూర్ణహుతి వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు.. ఉప ప్రధానార్చకులు.. అర్చకులు.. వేద పండితులు.. పారాయణుకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 5:00 గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ప్రధాన ఆలయంలో నిత్యారాధన చేపట్టారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా.. సాయం ఆరాధన.. నిత్య హచనం.. నిత్య పూర్ణా హుతి.. బలి హరణం.. శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం.. తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా అర్చకులు నిర్వహించారు. రాత్రి 7:00 ఐదు గంటలకు.. గరుడ వాహనంపై స్వామివారిని పరవాసు దేవ అలంకార సేవలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని అద్భుతంగా అలంకరించి.. గ్రామ వీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి.. హారతులతో.. స్వామివారిని సేవలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకొని దర్శించుకున్నారు. భజనలు.. మంగళ వాయిద్యాల మధ్య సాగిన.. ఈ ఊరేగింపు భక్తులను ఆధ్యాత్మిక ఉత్సాహంతో ముంచెత్తింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ దాత జాలాది దొరబాబు దంపతులు, దేవాలయం ఈవో సోమరాజు వెంకట దుర్గాప్రసాద్, మద్దికుంట నరసింహారావు దంపతులు ,ప్రధాన అర్చకులు బీటుకూరి నాగరాజా చార్యులు, వేణుగోపాల చార్యులు, అర్చక బృందం, గ్రామస్తులు, భక్తులు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నా రు.





# మున్సిపాలిటీ కార్మికుల వేతనాలు కోసం నిరవధిక సమ్మె

**కల్లూరు, మే 02, ప్రభాతవార్త:**

కల్లూరు లోని మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు కోసం నిరవధిక సమ్మె ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం నుంచి ప్రారంభించారు. మున్సిపాలిటీగా ఏర్పడి 11 నెలలు అయినా కేవలం రెండు నెలలు మాత్రమే వేతనాలు చెల్లించారు. వేతనాలందక నేటికీ 9 నెలలు గడిచిన వేతనాలు అందక జీవనం భారంగా మారిందని ఈ విషయమై సబ్ కలెక్టర్, మున్సిపాలిటీ చైర్మన్, మున్సిపాలిటీ మేనేజర్ కు, వినతి పత్రాలు ద్వారా తెలియపరిచాము అయినా కూడా ప్రభుత్వంలో, అధికారుల్లో స్పందన లేనందున దిక్కులేని పరిస్థితుల్లో నిరవధిక సమ్మెకు వెళ్లామని పేర్కొన్నారు .ఈ సందర్భంగా రాష్ట్ర ఏఐటీయూసీ కార్యదర్శి సింగ్ నరసింహారావు మాట్లాడుతూ ప్రజలు అర్థం చేసుకొని కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మా సమ్మెకు



అండగా నిలవాలని ప్రజలను కోరారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లాడుతూ కార్మికులు జీవితాలు గడవడం కోసం సమ్మె పోరాటం నిర్వహణ కోసం ప్రజలు తోచిన పద్ధతుల్లో ధన ,వస్తు రూపంలో సహకారం అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు గాదే లక్షీ ్మనారాయణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ ,వేము రాంబాబు ,మున్సిపాలిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి, వజీర్మియా ,ప్రకాష్ ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్

**కల్లూరు, మే 02, ప్రభాతవార్త:**

కల్లూరు మునిపాలిటి పరిధిలోని ఖాన్ ఖాన్ పేట 3 వార్డు లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి మరియు మెరుగు కాళిదాసు రెండవ కుమారుడు అనిల్ వాణిశ్రీ దంపతుల రిసెప్షన్ కి మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మూడో వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి, వెంకటేశ్వరావు, 15 వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్, 16 వార్డ్



కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, 11 వార్డు కౌన్సిలర్ కిష్టంశెట్టి లక్ష్మి కొండలరావు, 19 వార్డ్ కౌన్సిలర్ ఖమ్మం పాటి రాధా వీరస్వామి, కాంగ్రెస్ మండల నాయకులు రాజబోయిన శీను, ధారావత్ రవికుమార్, ధారావత్ వాసు, నడికొప్పుల నరసింహారావు తదితరులు హాజరై చైర్మన్, కౌన్సిలర్స్ ను సన్మానించడం జరిగింది.

# జనాభాగణన దేశ ప్రణాళిక అభివృద్ధికి దోహదపడుతుంది: కమిషనర్

**మధిర మే 2 ప్రభాతవార్త:**

జనాభా గణన ప్రక్రియ ద్వారా సేకరించిన నివేదిక దేశ ప్రణాళిక అభివృద్ధికి అవసరమైన సమాచారాన్ని అందించి ప్రభుత్వ పాలనకు దోహదపడుతుందని మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని జనాభా గణన 2027 లో భాగంగా సూపర్వైజర్, ఎనిమిరేటర్స్ కి గత మూడు రోజుల నుంచి స్థానిక గర్ల్స్ హైస్కూల్లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సూపర్వైజర్, ఎనిమిరేటర్ అంకితభావంతో, అత్యంత శ్రద్ధతో మీ విధులను నెరవేర్చవలసిన బాధ్యత మీపై ఉందని, దీనివల్ల దేశ ప్రణాళిక మరియు అభివృద్ధికి అవసరమైన సమాచారం అందుతుందని తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన మే 11 నుండి జూన్ 9 వరకు 30 రోజులపాటు ఉండునని మరియు ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఏనుమీరేషన్ మే 10 వరకు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రతి సూపర్వైజర్,ఏనూమిరేటర్ విధుల గురించి వివరంగా తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన కొరకు సూచనలు, ఎనిమిరేటర్లు సూపర్వైజర్ల పాత్రలు, బాధ్యతలు, న్యాయపరమైన




నిబంధనలు, హక్కులు, భవనము, గణన గృహములకు నెంబర్లు ఇచ్చుట మరియు అమరిక పటమును తయారు చేయుట, ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రశ్నలు పూరించుటకు సూచనలు, స్వీయ గణన గురించి పూర్తి అవగాహనను జిల్లా ఫీల్డ్ ట్రైనర్స్ బి. జ్ఞానేశ్వరచారి, జల్లా విశ్వనాథం కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాట్లను సీనియర్ అసిస్టెంట్ నాగలక్షి ్మ గారు అందించారు. మరియు ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో 31 మంది శిక్షకులు పాల్గొన్నారని తరువాత మూడు రోజులపాటు మరియొుక 31 మందికి శిక్షణ ఇక్కడే ఉండునని తెలిపారు. ఈ శిక్షణలో యాప్ ల గురించి పూర్తి అవగాహనను,యాప్ ల ఇన్స్టాలేషన్ గురించి ఫీల్డ్ టెక్నీషియన్ కిరణ్ వివరించారు. చివరగా మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ సూపర్వైజర్, ఎనిమిరేటర్లకి సెన్సెస్ కిట్స్,ఆర్డర్ కాపీలు, ఐడెంటిటీ కార్డులను అందించడం జరిగింది.

# గర్భిణీ బాలింతలు జాగ్రత్తలు పాటించాలి...

### అంగన్వాడిలో పోషణ పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలి....

### వేసవి దృష్ట్యా ఇండ్లకు టిహెచ్ఆర్ సరుకులు పంపిణీ...

**చింతకాని ప్రభాతవార్త మే 2 :**

గర్భిణీ బాలింతలు అంగన్వాడీల అందించే పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకొని పరిపుష్టిగా ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ కొమ్ము ప్రభు తెలిపారు మండల పరిధిలోని తిమ్మినేని పాలెం గ్రామంలో అంగన్వాడి ఒకటవ సెంటర్లో వేసవి కాల సెలవులు ఉన్నందున అంగన్వాడి కేంద్రం నుంచి పోషక పదార్థాలను బాలింతలకు, గర్భిణీలకు ,ప్రీస్కూల్ పిల్లలకు పోషణ పదార్థాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున బయటకి గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు ప్రభుత్వం అంగనవాడిల ద్వారా అందించే పోషక పదార్థాల వల్ల పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందుకోవచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు అంగన్వాడి టీచర్ కుంభ అరుణ కార్యకర్త షేక్ కరిష్మా గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# బోడు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - రైతన్నలకు అవగాహన

**టేకులపల్లి మే 2 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలం బోడు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం వారు రైతు ముంగిట్లో రైతు శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదాతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్ర డాక్టర్ టి భరత్ పాల్గొని మాట్లాడుతూ... రైతులు పంటలను పండించే క్రమంలో ఎరువులను మోతాదుకు మించి వాడడం వలన భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతున్నాయని అలాగే మార్కెట్లో డిమాండ్ లో ఉన్న వరి ధాన్యాన్ని మాత్రమే పండించాలని అన్నారు అలాగే విస్తరణ శాస్త్రవేత్త డా. హేమ శరత్ చంద్ర మాట్లాడుతూ రైతులు విజ్ఞాన కేంద్రం యొక్క సేవలను వాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి వ్యవసాయ అధికారి అన్నపూర్ణ ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు చేయడం లేదని రోడ్డెక్కిన అన్నదాతలు

**పెనుబల్లి, మే 02, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు చేయడం లేదని



అన్నదాతలు శనివారం రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు తమ ధాన్యం కొనుగోలు చేయడం లేదని జాతీయ రహదారిపై అడ్డంగా పోసి ఆందోళనకు దిగారు. ఐదు కేజీలు తరుగు, పురుకొసల ఖర్చు, లోడింగ్ చార్జి మొత్తం 12 రూపాయలు చెల్లిస్తే కొనుగోలు చేస్తామని మిల్లర్లు డిమాండ్ చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే దాదాపు 30 లారీల ధాన్యం నిల్వ ఉందని తెలిపారు. రైతుల ఘోస పట్టించుకునే నాధుడే కరువయ్యాడని రైతులు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరుగుతున్న ఐకెపి అధికారులు నిరక్ష ్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు సైతం స్పందించడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. ధాన్యం మొత్తం కల్లాలలో రాశులు పోసి కొనుగోలు కేంద్రాల వైపు రైతులు ఎదురు చూస్తున్నారు. రోజులు గడిచే కొద్దీ ఈ వేసవిలో గాలి దుమారం, అకాల వర్షం కురిసి ధాన్యం పాడైపోతుందోనని అన్నదాతల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల గోడుని పట్టించుకోని నాధుడే కరువయ్యాడని అన్నదాతలు రోడ్డు ఎక్కి ట్రాఫిక్ ని ఆపి తీవ్ర నివసన చేపట్టారు. తక్షణమే అధికారులు స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛందంగా రైతులు ఆందోళన చేపట్టడం కొస మెరుపు.

# మే 4న ప్రజావాణి కార్యక్రమం రద్దు

### మెగా జాబ్ మేళా నిర్వహణ సందర్భంగా ప్రజావాణి నిర్వహించుట లేదు

**ఖమ్మం మే02, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో మే 4న నిర్వహించు మెగా జాబ్ మేళా సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# చల్లా సరోజినీ దేవి స్మారక సాహిత్య పురస్కారాలకు ఆహ్వానం...

### ప్రముఖ దర్శకులు చల్లా బాను కిరణ్..

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, మే 2:**

చల్లా సరోజినీ దేవి సాహిత్య స్మారక పురస్కారాలు అందుకునేందుకు అర్హులైన తెలుగు సాహిత్య కవులు, రచయితలు జూన్ 5వ తేదీలోగా రచనలు పంపాలని ప్రముఖ దర్శకులు చల్లా భానుకిరణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారాలు పొందేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారందరూ అర్హులేనన్నారు. చెల్లా సరోజినీ దేవి స్మారక కథానిక పురస్కారానికి రూ. 10 వేలు ప్రథమ బహుమతి అని అదేవిధంగా కవిత పురస్కారానికి ప్రథమ బహుమతి రూ. 10వేలని ఆయన పేర్కొన్నారు. కథలు పంపేవారు రెండు నుండి మూడు పేజీలలో మాత్రమే ఉండాలని, కవితలు ఒక పేజీ మాత్రమే ఉండాలని తెలిపారు. కథలకు ప్రముఖ రచయిత్రి జ్వలిత, సినీ రచయిత గోపీలు కవితలకు ప్రముఖ రచయిత్రి నేరజాచంద్రన్, సినిగల్ల రాంబాబు లు న్యాయ నిర్ణయానికి వ్యవహరిస్తారు అన్నారు. జూన్ 24న తమ మాతృమూర్తి చల్లా సరోజినీ దేవి జయంతి సందర్భంగా ఈ పురస్కారాలను అందించడం జరుగుతుందన్నారు ఆసక్తి కలిగిన కవులు రచయితలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# నెలాఖరు లోగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం

### రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, మే 2 ప్రభాతవార్త:*

రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు ఈ నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం బోదులబండ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల నందు బోదులబండ, మోటాపురం, రాజేశ్వరపురం, చెన్నారం, శంకరగిరితండా, పైనంపల్లి, కోరట్లగూడెం, మండ్రాజుపల్లి, సుర్దేపల్లి, రామచంద్రాపురం, కొత్తకొత్తూరు, తిరుమలాపురం గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో జరిగిన ప్రజా దర్బార్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రావణాసురుడు పాలనపోయి రాముడి పాలన రావాలని ప్రజలు ప్రజా ప్రభుత్వం తెచ్చుకున్నారని ఆయన చెప్పారు. అప్పుల తెలంగాణా రాష్ట్రంలో ఆనాటి దొరకు రాని ఆలోచనలను ఈ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామని చెప్పారు.విద్యార్థులకు నలభై శాతం డైట్ చార్జీలు, రెండు వందల శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని అన్నారు. పేదల ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేశామని చెప్పారు.మాటల ప్రభుత్వం కాదని, ఇది చేతల ప్రభుత్వం అని ప్రజలు నమ్ముతున్నారని ఆయన అన్నారు. పేదరికమే అర్హతగా ప్రజాపాలన పథకాలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా ఏ పథకానికి లోటు రాకుండా, గత ప్రభుత్వం లోని అరకొర పథకాలను కూడా కొనసాగిస్తూ ప్రజలకు మేలు చేస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా రాష్ట్రంలో 4.5లక్షల ఇళ్ళు ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇచ్చామని, రెండో విడత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఈ నెలాఖరు నుంచి ఇస్తామని చెప్పారు ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ళు, భూసమస్యలు అధికంగా అర్జీలు వస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం పై విశ్వాసం, ప్రతివారం ఇంటి నిర్మాణ బిల్లులు చెల్లిస్తున్నామనే నమ్మకమే పెద్ద ఎత్తున దరఖాస్తులు ప్రజలు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. భూమి సమస్యలు న్యాయంగా ఉంటే వెంటనే పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. వివిధ గ్రామాల ప్రజల నుంచి వచ్చిన సమస్యల వినతి పత్రాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీసుకుని సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య, మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు కట్టెకోల నాగార్జున, వల్లాల రాధాకృష్ణ, కొత్తపల్లి త్రివేణి,కుక్కల నరేష్, బట్టపోతుల నాగమణి, తేజావత్ శివాజీ, బోయిన వేణు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, నెల్లూరి భద్రయ్య, నంబూరి రామారావు, కొత్తపల్లి సుబ్బయ్య, బచ్చలకూరి నాగరాజు, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు,జెర్రిపోతుల సత్యనారాయణ, పసుపులేటి ఉపేందర్, జెర్రిపోతుల అంజనీ, కడియాల నరేష్ పాల్గొన్నారు.



## పలు సమస్యలను వివరించిన సర్పంచుల సంఘం అధ్యక్షుడు

### సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే

*కారేపల్లి మే 2ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వివరించగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. వైరా గవర్నమెంట్ కాలేజీలో జరిగినటువంటి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ రంజిత్ కుమార్ సింగరేణి మండల పరిధిలోని విద్యుత్ సమస్యల గురించి ఫారెస్ట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు పెడుతున్న ఇబ్బందులను వివరించారు. ఇందిరమ్మ ఇల్లుల పెండింగ్ బిల్లుల గురించి గతంలో సెక్రటరీలు కమాండ ఫ్యామిలీ వారినే ఎల్త్రీలో అప్లోడ్ చేయడం గురించి వారిని ఎల్ వన్ గా మార్చాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే హౌసింగ్ పిడి కి చెప్పించడం జరిగింది. ఎమ్మెల్యే పిడి కి మరలా రీ సర్వే చేపించి ఎవరైతే అర్హులు ఉన్నారో వారి పేర్లను ఎల్త్రీ జాబితా నుంచి ఎల్ వన్ జాబితాగా మార్చవలసిందిగా కోరినట్లు తెలిపారు. నీటి ఎద్దడిని దృష్ట్యా ఆర్డబ్ల్యూ ఎస్ డిఈ కి బోర్లు బోరింగ్ ల గురించి చెప్పమని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని పంచాయతీలలో ప్రభుత్వ అందిస్తున్నటువంటి వివిధ పథకాలన్నీ ప్రజలు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారో ఎమ్మెల్యే సమావేశంలో వివరించినట్లు తెలిపారు.



## దగ్ధమైన మొక్కజొన్న పంటను పరిశీలించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

### బాధిత రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా

*కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం సాతానిగూడెం పంచాయితీ పరిధిలోని నారాయణపురం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైన మొక్కజొన్న పంటను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బాధిత రైతు లను పరామర్శించారు.ప్రమాదం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధమై నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకోవడం జరుగుతుందని భరోసాను ఇచ్చారు. సంబంధిత అధికారులు ప్రమాద వివరాలతో కూడిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర సింహారెడ్డి,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, స్థానిక సర్పంచ్ బి.రెడ్యా, కాంగ్రెస్ నాయ కులు దొడ్డిగర్ల ప్రభుదాస్,మంద సందీ ప్,గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:*

తీవ్రమైన ఉష్ణోగ్రతలకు, వాతావరణం వేడెక్కి ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నా రు.ఇదే సమయంలో వివాహ ముహూర్త వేళలు ఉండటం వలన బంధుమిత్రులు, రాజకీయ నాయకులు హాజరు కావలసిన పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన జాటోత్ భద్రాజీ రంగమ్మ ల దంపతుల కుమారుడు ప్రసాద్ మోనిక కామేపల్లి మండలం బండిపాడు గ్రామా నికి చెందిన గుగులోత్ బాబురావు కైక దంపతుల కూతురు వివాహానికి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు శనివారం వివాహ శుభ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవ రులను అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్ర మంలో రుక్కితండా సర్పంచ్ గుగులోత్ రమాదేవి, గుగులోత్ రవి,మాజీ ఉపస ర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, మేకల మల్లిఖార్జునరావు,జాటోత్ రామా,జాటోత్ భద్రాజీ, రంగమ్మ, గుగులోత్ కిషన్, కురసం రవి, జాటోత్ భాస్కర్ రావు, జాటోత్ మంగు,జాటోత్ హరికిషన్, గుగులోత్ శ్రీనివాస్, గుగులోత్ సక్రామ్, పరిగల లింగం, కురసం శోభన్ బాబు, గుగులోత్ దేవుసింగ్ తదితరులు పాల్గొన్నారు.






## మిల్లర్లు తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:*

మిల్లర్లు తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి మండల రైతు సంఘం విజ్ఞప్తి చేసింది. శనివారం బోదులబండ గ్రామంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల రైతు సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచుల కొరత నివారించాలని, ఎగుమతులు వేగవంతంగా జరిపించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాటాలు, ఎగుమతులు చేయాలని వారు వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవీ రామిరెడ్డి, మండల రైతు సంఘం కార్యదర్శి ఇంటూరి అశోక్ కుమార్, నాయకులు యలమద్ది లెనిన్, భాగం మురళి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులుకేవైసీ చేయించుకోవాలి

### కామేపల్లి బ్రాంచ్ మేనేజర్ జి.మనోజ్

*కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:*

తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు తప్పనిసరిగా కేవైసీ వివరాలను నమోదు చేసుకోవాలని కామేపల్లి బ్రాంచ్ మేనేజర్ జి.మనోజ్ శనివారం కోరారు.పదేళ్లు పూర్తయిన ఖాతాదారులు బ్యాంకు ను సంప్రదించి ఆధార్, పాన్ కార్డు, ఫోటోతో తమ వివరాలను అప్డేట్ చేసుకోవాలని కోరారు.నిర్లక్ష్యం చేస్తే ఖాతాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు.ఈ మేరకు బ్యాంకు ఆధ్వర్యంలో ప్రచార కా ర్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపా రు.ప్రతి ఖాతాదారుడు కేవైసీ చేయించుకోవటం తప్పనిసరి అన్నారు.



# సంక్షేమం,అభివృద్ధి, ప్రభుత్వ ధ్యేయం..

## కలెక్టర్ దివాకర టిఎస్...

## ప్రజా పాలన ప్రగతిపై ప్రజలకు అవగాహన...

## నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే, కలెక్టర్..



**సత్తుపల్లి మే 2 ప్రభాతవార్త:**



సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ లో భాగంగా శనివారం సత్తుపల్లి లోని ఎమ్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని10ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానికసంస్థలప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ దివాకర్ తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రతి సంబంధిత శాఖాధికారి కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలుసాధ్యమవుతాయని ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ అధికారులకు వివరించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమ సభల్లో ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం రాబోయే పథకాల అమలుకు ప్రణాళికలు రూపొందిచారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, వికలాంగ విద్యార్థులకు వాహనాలు తదితర కొత్త పథకాల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డులు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే మంజూరు చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేడాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని, ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమయపాలనతోచర్యలుతీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ల ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయ్యి, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయని,ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించాయని తెలిపారు. నిజమైన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు అందుతాయని మరెన్నో పథకాలు త్వరలో పేద ప్రజలకు అందుతాయని దీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురావద్దని, ప్రభుత్వ అభివృద్ధిలో మీ అందరి సహకారం ఉండాలని స్థానిక ఎమ్మెల్యేగా నా పూర్తి సహాయ సహకారాలు మీ అందరికీ ఉంటాయని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మెహన్ నాయక్, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ, ఏరియా హాస్పటల్ సూపరిండెండెంట్, డాక్టర్ సురేష్ నారాయణ, తాసిల్దార్ కుందూరులక్ష్మి ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, కౌన్సిలర్స్, పంచాయతీల సర్పంచులు, నియోజకవర్గ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవో లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అనాధ మృత దేహానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్, మే 2 ప్రభాతవార్త:**



అనాధ మృత దేహానికి అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు అంత్యక్రియలు నిర్వహించారు. గత నెల 23న ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ బ్యాక్ సైడ్ చెట్లల్లో ఒక మగ మనిషి పడిపోయి ఉండగా గమనించిన ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ సిబ్బంది వైద్యశాలలో చేర్చి చికిత్స అందిస్తుండగా అదే రోజు రాత్రి మరణించాడు. మార్చిలో మృతదేహాన్ని భద్రపరిచిన వైద్య సిబ్బంది ఇట్టి సమాచారాన్ని టూటౌన్ పోలీస్ వారికి అందజేసిన వైద్యశాల సిబ్బంది ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించిన వైద్యశాల సిబ్బంది పోలీసులు మృతదేహాన్ని అంత్యక్రియలు చేయుటకు అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా పత్రాన్ని ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని వైద్యశాల సిబ్బంది టూటౌన్ పోలీసుల సమక్షంలో మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేశారు.అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్సై రామారావు కానిస్టేబుల్ సుభాష్,అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సమరయోధురాలు మచ్చ సూరమ్మ మృతి..

## నివాళులర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం

**మధిర మే 2 ప్రభాతవార్త**

స్వాతంత్ర సమరయోధురాలు మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన మచ్చ సూరమ్మ (89) శనివారం తుది శ్వాస విడిచారు. కమ్యూనిస్టు పార్టీ క్రియాశీలక కార్యకర్తగా తన జీవన ప్రయాణంలో ప్రజా సమస్యలపై తన వంతు పాత్ర నిర్వహించిన సూరమ్మ కమ్యూనిస్టు పార్టీ మూల సిద్ధాంతానికి మచ్చుతునక లాంటిది. ఆమె మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు భాగం హేమంతరావు జిల్లా కమిటీ నాయకత్వం మల్లారం గ్రామానికి చేరుకొని సూరమ్మ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సందర్భంగా భాగం మాట్లాడుతూ, స్వాతంత్ర పోరాటంలోతెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి కమ్యూనిస్టు సిద్ధాంతానికి మచ్చుతునకగా తుది వరకు జీవించిన అమరజీవి మచ్చ సూరమ్మ మృతి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని అన్నారు.ఎప్పుడు ఏ పార్టీ కండువా మారుస్తారో తెలియని నేటి రాజకీయ పరిస్థితుల్లో,ఆదర్శాల కోసం కడదాకా కమ్యూనిస్ట్ సిద్ధాంతానికే కట్టుబడి బతికిన స్వతంత్ర సమరయోధురాలు అమరజీవి కా.మచ్చ సూరమ్మ ఆదర్శవంతురాలు అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి తదితరులు పేర్కొన్నారు. మల్లవరం గ్రామ సర్పంచిగా గ్రామానికి అనేక సేవలు అందించి గ్రామ ప్రజల హృదయాల్లో తమ పేరును చిరస్థాయిగా నిలుపుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మచ్చ కుటుంబ సభ్యులు,వెంకటేశ్వరరావు, పద్మ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఏ రహీం, జిల్లా సమితి సభ్యురాలు బత్తినేని నీరజ ,పేరుమల పల్లి ప్రకాష్ రావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్,సిపిఐ గ్రామ కార్యదర్శి పరుచూరి రాము, సిపిఐ మండల నాయకులు మచ్చ వెంకటేశ్వరావు గరిడేపల్లి వెంకటేశ్వరరావు మందడపు సత్యనారాయణ గ్రామ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**రుద్రంపూర్, మే 2 ప్రభాతవార్త:**

కొత్తగూడెంలోని ఎస్.సి.బి. నగర్‌లో తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన వధూవరులైనా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎండి రజాక్, ఫాతిమా ల పెద్ద కుమారుడు పాషా జునైద్, సఫూర లను ఆప్యాయంగా ఆశీర్వదించి, వారికి పట్టు వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రితో లోక్ సభ సభ్యులు బలరాం నాయక్, డాక్టర్ మట్ట దయానంద్ విజయ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఉప మేయర్ ఎస్.లలిత, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అల్లా మురళి, కంచెర్ల చంద్ర శేఖర్ రావు, చీకటి కార్తీక్, పెద్ద బాబు, కొత్తగూడెం కార్పొరేటర్స్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితర ప్రముఖులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.